INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక


శనివారం 30.08.2025

సంపుటి - 33 సంచిక - 136 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00




మంత్రి లోకేష్ పట్టుదలతో 16,347 పోస్టుల మెగా డీఎస్సీ కలలు సాకారం చేసింది. ప్రతి సంవత్సరం డీఎస్సీ హామీతో విద్యా రంగంలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు రానుంది. కానీ జగన్ ప్రభుత్వం 24 కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేయగా, టీడీపీ గతంలో 1.8 లక్షల నియామకాలు చేసింది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**



# కుప్పానికి కృష్ణమ్మ

- ఫలించిన చంద్రబాబు కృషి....
- 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ
- 19 నియోజకవర్గాలను తాకుతూ....
- 10 రిజర్వాయర్లను నింపుతూ శ్రీశైలం నుంచి నదీ జలాలు
- రాయలసీమను కోనసీమ చేసేలా రికార్డు టైంలో హంద్రీ-నీవా విస్తరణ పనులు
- శనివారం కుప్పం నియోజకవర్గంలో కృష్ణమ్మకు జల హారతి ఇవ్వనున్న సిఎం చంద్రబాబు

**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్):** రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే...ఆయన కలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్లు పారించారు. సీమకు పూర్తి స్థాయిలో కృష్ణా జలాలు అనేవి ఇన్నేళ్లూ కల.. కానీ ఇప్పుడు అది నిజం. ఈ కలను చంద్రబాబు నిజం చేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనేది మొదటి నుంచి తెలుగు దేశం పార్టీ సంకల్పం. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే...వాటిని ముందుకు తీసుకువెళ్లి ఆ కలను నిజం చేసింది చంద్రబాబు నాయుడు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ రోజు బీడు భూముల్లో నీళ్లు పారేలా చేశారు. ఇదంతా రాత్రికి రాత్రి ఇది జరగలేదు. 2014 నుంచి నేటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల నేడు హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు భూములకు చేరాయి.

**హెచ్ఎన్ఎస్ఎస్ కు నాడు అత్యంత ప్రాధాన్యం :** హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ. 4,183 కోట్లు ఖర్చు పెట్టి చంద్రబాబు ప్రాజెక్టును పరుగులు పెట్టించారు. 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు గ్రహణం పట్టించింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సీజన్‌లో మిగతా 2లో...

## ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా ఏపీ




- వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో పెట్టుబడి అవకాశాలు
- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు

3 లో

## డబుల్ డెక్కర్ రైట్ ... రైట్

- విశాఖ బీచ్ లో డబుల్ డెక్కర్ బస్సులు
- హాప్ ఆన్ హాప్ అఫ్ బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు బస్సుల ప్రయాణం
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న డబుల్ డెక్కర్లు
- రూ.250తో 24 గంటల ప్రయాణ సౌలభ్యం




2 లో

## బాబు... విజనరీ లీడర్



- చంద్రబాబు విజనరీ లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమల రాక!
- శంషాబాద్ మాదిరిగానే భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందుతుంది
- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు సులభతరమైన విధానం
- ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ పరిశ్రమ పూర్తి బాధ్యత మాదే
- ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం ,(జర్నలిస్ట్ ఫైల్):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్స్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విడిభాగాల నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవా టెల్ హోటల్ జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మిగతా 2లో...

## టూరిజంగా.. రిషికొండ



**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్):** రిషికొండ రిసార్ట్స్‌ను టూరిజంగా ఎలా చేయాలన్నది ఆలోచిస్తున్నాం అని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఉదయం విశాఖ రిషికొండ ప్యాలెస్‌ను పవన్ కల్యాణ్ సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు బ్లాక్ లకి మాత్రమే రూ. 90 కోట్లు ఒకదానికి రూ. 70 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. 7 బ్లాక్ లకి 4 మాత్రమే కట్టడం జరిగిందన్నారు. రూ. 454 కోట్లతో 4 బ్లాక్ లు ఖర్చు చేశారని తెలిపారు. గతంలో తమను రానివ్వలేదనీ ఎన్నో అడ్డంకులు సృష్టించారనీ గుర్తు చేసుకున్నారు. గతంలో రిసార్ట్స్ ఉన్నప్పుడు సంవత్సరానికి రూ. 7 కోట్లు ఆదాయం ఉండేదని, ప్రస్తుతం కేవలం కరెంట్ బిల్లు సంవత్సరానికి రూ. 15 లక్షలు అవుతుందని తెలిపారు. మిగతా 2లో...

## రక్తహీనత నివారణలో ఏపీ.. టాప్!

- 2025-26 తొలి త్రైమాసిక ఫలితాలను వెల్లడించిన కేంద్రం
- వైద్య సిబ్బందికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు



**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్):** రక్తహీనత (ఎనీమియా) నివారణ చర్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఆరు నెలల శిశువు నుంచి చిన్న పిల్లలు, యువత, గర్భిణులు, బాలింతల్లో రక్త హీనత తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా తీసుకున్న చర్యలతో ఏపీకి జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు లభించింది. రక్తహీనత తగ్గించే సిరప్, మాత్రల పంపిణీకి సంబంధించిన వివిధ కేటగిరీల్లో కనబరిచిన పనితీరు ప్రతిపాదికన రాష్ట్రానికి తొలి ర్యాంకును కేంద్రం ప్రకటించింది.

2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్ నెల (తొలి త్రైమాసికం)ల్లో రక్త హీనత నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత రాష్ట్రాలు తీసుకున్న చర్యలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సమీక్షించింది. ఐఎఫ్ ఏ మాత్రలు, సిరప్ పంపిణీ ప్రాతిపదికన రాష్ట్రాల వారీగా ర్యాంకులను ప్రకటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు లభించాయి.

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు మూడో ర్యాంకు లభించింది. అయితే... ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కూటమి ప్రభుత్వం మిగతా 2లో...

## పెద్దారెడ్డికి బిగ్ రిలీఫ్..



- సుప్రీంకోర్టు కీలక తీర్పు

**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్):** చాలా రోజులుగా తన సొంత నియోజకవర్గం తాడిపత్రికి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి బిగ్ రిలీఫ్ లభించింది. మిగతా 2లో...

## చంద్రయాన్-5 కోసం కలిసి పనిచేస్తాం: ప్రధాని మోదీ



**జపాన్ :** అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్-5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలాఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. మిగతా 2లో...

## రాహుల్ క్షమాపణ చెప్పాల్సిందే: అమిత్ షా



**దిల్లీ:** 'ఓటర్ అధికార్ యాత్ర' పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్‌లో చేపట్టిన యాత్రలో కొందరు వ్యక్తులు ప్రధాని మోదీ తల్లిని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. యాత్ర జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ, ఆయన తల్లిపై అవమానకరమైన పదాలు ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. మోదీ తల్లి నిరుపేద కుటుంబంలో జీవితం గడిపినప్పటికీ.. తన పిల్లలను మాత్రం విలువలతో పెంచారని అమిత్ షా కొనియాడారు. ఆమె నేర్పిన విలువలు, న్యాయబద్ధమైన జీవన విధానం వల్లే మోదీ ప్రధాని స్థాయికి ఎదగగలిగారని అన్నారు.

అటువంటి ఆదర్శనీయమైన మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని భారత ప్రజలు ఎన్నటికీ సహించరని అమిత్ షాఅన్నారు. రాహుల్ గాంధీ రాజకీయ జీవితంలో ఇంతకంటే పెద్ద పతనం మరొకటి ఉండదని అన్నారు. మోదీ, ఆయన తల్లిని అవమానపరిచే విధంగా మాట్లాడినందుకు ఆయన తప్పక క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో ప్రత్యర్థులను దూషిస్తూ.. తప్పుడు ప్రచారాలు చేసే 'ద్వేషసంస్కృతిని' వ్యాప్తి చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పెట్టుకుందని అమిత్ షా మండిపడ్డారు. తమపై కాంగ్రెస్ ఎంత బురద జల్లాలని చూస్తే.. అంతకు పదిరెట్లు భాజపా విజయాలను సొంతం చేసుకుంటుందని అన్నారు. మిగతా 2లో...



## వచ్చే సంవత్సరం మార్కెట్లోకి జియో ఐపీఓ

**దిల్లీ:** రిలయన్స్ ఇండస్ట్రీస్ టెలి కమ్యూనికేషన్ సంస్థ జియో పబ్లిక్ ఇష్యూకు కు రానుంది. 2026 తొలి అర్ధభాగంలో తమ ఐపీఓకు వస్తున్నట్లు రిలయన్స్ సీఎండీ ముకేశ్ అంబానీ వార్షిక సమావేశంలో ప్రకటించారు. పెట్టుబడిదారులకు ఇది అత్యంత విలువైన అవకాశమని అభివర్ణించారు.

జియో ఎప్పుడూ ఐదు హామీలకు కట్టుబడి ఉంటుందని ముకేశ్ అంబానీ అభివర్ణించారు. జియో ప్రతి భారతీయుడిని మొబైల్, హోమ్ బ్రాడ్‌బ్యాండ్‌తో కలుపుతుందని, ప్రతి గృహాన్ని డిజిటల్ సేవలు (స్మార్ట్ హోమ్, జియో టీవీ ప్లస్, జియో టీవీ ఓఎస్) సౌకర్యవంతంగా చేస్తుందన్నారు. ప్రతి వ్యాపార వేదికను సరళంగా, సురక్షితంగా డిజిటైజ్ దిశగా తీసుకెళ్తుందని చెప్పారు. భారత్‌లో కృత్రిమ మేధ విప్లవాన్ని చాటి చెబుతుందన్నారు. భారత్ బయట కూడా జియో విస్తరిస్తుందని ముకేశ్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్నదాని కంటే సంస్థ భవిష్యత్తు మరింత దేదీప్యమానంగా ఉంటుందని హామీ ఇచ్చారు. మిగతా 2లో...

## కోటంరెడ్డి హత్యకు కుట్ర?



- రాష్ట్రంలో కలకలం.. అధికార పార్టీ ఎమ్మెల్యే హత్యకు భారీ కుట్ర...?

**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో అధికార ఎమ్మెల్యే హత్య ప్లాన్ కలకలం రేపుతోంది. మిగతా 2లో...

## బెయిల్ పిటిషన్ డిస్మిస్




**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్):** పిన్నెల్లి సోదరులకు ఊహించని షాక్ తగిలింది. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు జంట హత్యల విషయంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసు నమోదైన విషయంలో తెలిసిందే. అయితే, పోలీసులు తమపై కేసు మిగతా 2లో...

## నో.. ప్లాస్టిక్!



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** వచ్చే ఏడాది జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనాకేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మిగతా 3లో...

# కుప్పానికి కృష్ణమ్మ




(మొదటి పేజీ తరువాయి)

ఎలాగైనా నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పనుల్లో వేగం పెంచారు. రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు.

**సాగు బాగుంటేనే... రాష్ట్రం బాగుంటుంది** : సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ చెబుతారు. చెప్పడమే కాదు.. దాన్ని చేసి చూపించాలన్న సంకల్పంతోనే రికార్డు స్థాయిలో చేపట్టిన హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది.

**చిత్తూరు సస్యశ్యామలం** : హంద్రీనీవా ఆయకట్టులో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. చిత్తూరు జిల్లాలో సాగు అంతా బోర్లపైనే ఆధారపడి ఉంది. 565 కి.మీ. మేర ఉన్న పుంగనూరు, నీవా, తంబళ్లపల్లి, కుప్పం, చింతపర్తి, ఎల్లుట్ల, వాయల్పాడు, సదుం బ్రాంచ్ కాలువలతో 1,86,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది.

**పరమ సముద్రానికి కృష్ణా జలాలు** : గత నెల 17వ తేదీన కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సిఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వనున్నారు. తరలి వచ్చిన కృష్ణమ్మ కుప్పం నియోజకవర్గంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. జల హారతి కార్యక్రమం కోసం కుప్పం వెళుతున్న సిఎం వారి సంతోషాన్ని పంచుకోనున్నారు.

**కుప్పం బ్రాంచ్ కెనాల్** 215 క్యూసెక్కుల సామర్థ్యంతో 123 కి.మీ. పొడవున కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మించారు. రూ.197 కోట్లతో కాలువ లైనింగ్ పనులు పూర్తి చేశారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 8 మండలాల్లో ఈ కాలువ వెళ్తుంది. ఈ కాలువ ద్వారా 4 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వడమే కాకుండా... 110 చెరువులు నింపడం ద్వారా 6,300 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టిఎంసిల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువుల అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది. ఈ ప్రాంత రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరగనున్నాయి.

## డబుల్ డెక్కర్ .. రైట్ రైట్



విశాఖపట్నం,(జర్నలిస్ట్ ఫైల్): విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ – హాప్ అఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. టికెట్ ఛార్జీ రూ. 500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ. 250కే 24 గంటల పాటు హాప్ ఆన్ – హాప్ ఆఫ్ బస్సులో పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు.

**మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ** : మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

## వచ్చే సంవత్సరం మార్కెట్లోకి జియో ఐపీఓ

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం దీనికి ఉన్న 500 మిలియన్ల కస్టమర్ల సంఖ్య అమెరికా, యూకే, ఫ్రాన్స్ జనాభాకంటే అధికమని జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు.

**నాడే చెప్పిన అంబానీ..** : 2019లో వాటాదారుల సమావేశంలో ముకేశ్ అంబానీ మాట్లాడుతూ ఐదేళ్లలో తమ టెలికామ్, రిటైల్ వ్యాపారాలను లిస్టింగ్ చేస్తామని చెప్పారు. ఆ తర్వాత నుంచి ఎటువంటి అప్‌డేట్ లేదు. దీంతో స్పష్టత కోసం ఇన్వెస్టర్లు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఏజీఎంలో ముకేశ్ ప్రకటన వారిలో ఉత్సాహం నింపింది. బ్రోకరేజీ సంస్థ సిటీ జియో విలువను 120 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. ఇది ఐపీఓకు వస్తే భారత్ చరిత్రలో అతిపెద్ద ఇష్యూల్లో ఒకటిగా నిలుస్తుందని పేర్కొంది.

## కోటంరెడ్డి హత్యకు కుట్ర?

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు ఐదుగురు రౌడీషీటర్లు ప్లాన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కోటంరెడ్డిని హత్య చేసే భారీగా డబ్బులు వస్తాయని సంభాషించుకుంటున్న వీడియో బయటకు వచ్చింది. రౌడీ షీటర్లు జగదీశ్, మహేశ్, వినీత్ మధ్య చర్చ జరిగింది. రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీశ్ అని పోలీసులు గుర్తించారు. ఇక శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీ షీటర్లు ప్లాన్ చేస్తున్న వీడియో తమ దృష్టికి వచ్చిందని ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. త్వరలో పూర్తి వివరాలు రాబడతామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ అంశంపై విచారణ జరుపుతున్నామని ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు.

## రాహుల్ క్షమాపణ చెప్పాల్సిందే


(మొదటి పేజీ తరువాయి)

బిహార్‌లో ఓటరు జాబితాలో ఉన్న ఇతర రాష్ట్రాలలోని ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంటే.. దానిని కూడా రాజకీయం చేయాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తూ.. బిహార్ ప్రజలను తప్పుదారి పట్టించడానికి విపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.

బిహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నిర్వహించిన ఓ సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని భాజపా ఆరోపించింది. దీనికి సంబంధించి ఆ పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## పెద్దారెడ్డికి బిగ్ రిలీఫ్..

(మొదటి పేజీ తరువాయి)



తాడిపత్రికి వెళ్లేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తాడిపత్రిలో టెన్షన్ వాతావరణం నెలకొంది.

కాగా వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాటే శాసనంగా సాగింది. ప్రత్యర్థులపై దౌర్జన్యాలకు అంతూపొంతేలేదు. అప్పటి ప్రతిపక్షమైన స్థానిక టీడీపీ నేతల విషయంలో దురుసుగా వ్యవహరించారు. వైసీపీ తప్పులపై నోరెత్తినివ్వకుండా గొంతుమూసే ప్రయత్నం చేశారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేరు వింటేనే పెద్దారెడ్డి రెచ్చిపోయారు. ఇష్టమొచ్చినట్లు వ్యవహరించారు. అయితే వైసీపీకి అధికారం పోవడంతో జేసీ ప్రభాకర్ రెడ్డికి టైమ్ కలిసొచ్చింది. దీంతో తనదైన స్టైల్లో ఆయన కూడా రంగంలోకి దిగారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ పెద్దారెడ్డిని నియోజకవర్గంలోకి అడుగు పెట్టనివ్వలేదు. స్థానిక, హైకోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకున్నా పెద్దారెడ్డి మాత్రం తాడిపత్రిలో అడుగు పెట్టలేకపోయారు. పెద్దారెడ్డికి రక్షణ కల్పించలేమని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఇటీవల హైకోర్టులో విచారణ జరిగింది. దీంతో పోలీసులకు అనుకూలంగా ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు పెద్దారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ఆయనను అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో పెద్దారెడ్డి అనుచరులు పండగ చేసుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## బాబు.. విజనరీ లీడర్

(మొదటి పేజీ తరువాయి)




ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్, ఎంఎస్‌ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలుచేశారు, ఈరోజు తెలంగా రాష్ట్ర జిఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ -2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబుగారి విజన్, సమర్థ నాయకత్వంలో ఎపి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఎపి ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్‌రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఎఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షిస్తున్నారు. భారతదేశ చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన రామ్మోహన్ నాయుడు లాంటి యువనాయకత్వం ఎపిలో ఉంది. అక్టోబర్ లో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియాలోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది.

పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును రెన్యూ సంస్థ రాయలసీమలో పనులు ప్రారంభించింది.

మీరు ఆంధ్రప్రదేశ్ తో ఒప్పందం చేసుకున్నాక అది మీ ప్రాజెక్ట్ కాదు, పూర్తి బాధ్యత మాది. ఎపిలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలకు సులభతరమైన అనుమతుల కోసం విధానపరమైన మార్పులు తెచ్చాం.

ప్రధాని నరేంద్ర మోడీజీ వికసిత్ భారత్, చంద్రబాబుగారి విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం $180 బిలియన్ డాలర్లు ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాటికి $2.4 ట్రిలియన్లకు చేర్చడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో విమానయాన, రక్షణరంగాల్లో పెట్టుబడులకు ఇద్దరు నాయుడులు (చంద్రబాబునాయుడు, రామ్మోహన్ నాయుడు) వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రపంచ ఓఇఎంలు, ఎంఎస్‌ఎంఇలు, స్టార్టప్ లు, విద్యావేత్తలు మాతో కలసి పనిచేయాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. ఏరోస్పేస్ భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ నేలపై నిర్మితమవుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెట్టి, కొత్త ఆవిష్కరణలు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సిఐఐ ఏపీ ఛైర్ పర్సన్ గన్నమని మురళీకృష్ణ, ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఏపీ ఏరోస్పేస్ & డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ సిఇఓ కరణ్ బీర్ సింగ్ కల్రా, సిఐఐ డిప్యూటీ డైరెక్టర్ సోనాల్ బెనర్జీ, సయాంట్ ఫౌండర్ ఛైర్మన్ బివియర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టూరిజంగా.. రిషికొండ

(మొదటి పేజీ తరువాయి)

మిగతా వాటికోసం ఇంకా మాట్లాడనవసరం లేదు అని చెప్పారు. ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగిందన్నారు. లోపల పెచ్చులు ఊడిపోతున్నాయి కొన్ని చోట్ల లీకేజ్ అవుతుందని అన్నారు. ఆయన నివాసం ఉండడానికి కట్టారు కానీ మనం దీనిని టూరిజం కింద ఎలా చేయాలన్నది ఆలోచిస్తున్నాం అని పవన్ అన్నారు. మేజర్ గా ఈ నిర్మాణాన్ని ఎలా ఉపయోగించాలో ఆలోచన చేస్తున్నామన్నారు. ముందుగా దీనిని క్లీన్ చేయించాలని డిప్యూటీ సిఎం పవన్ తెలిపారు.

## బెయిల్ పిటిషన్ డిస్మిస్

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేయడాన్ని సవాలు చేస్తూ.. పిన్నెల్లి సోదరులు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు వారి పిటిషన్‌పై విచారణ చేపట్టి.. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం వారి బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పును వెలువరిచింది.

కాగా, పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల ఘటనలో పిన్నెల్లి సోదరులపై మే 25న కేసు నమోదైంది. 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసులో A1గా జవిశెట్టి శ్రీను, A2గా తోట వెంకట్రావు, A3గా తోట గురవయ్య, A4గా నాగరాజు, A5గా తోట వెంకటేశ్వర్లు, A6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, A7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని చేర్చారు.

## కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు




**ఢిల్లీ:** 'రామసేతు'ను జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని కోరుతూ గతంలో కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. దీనిపై స్పందన తెలియజేయాల్సిందిగా కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. రామసేతుకు సకాలంలో జాతీయ స్మారక చిహ్నం హోదా కల్పించాలని, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో సర్వే చేయించాలని గతంలో సుబ్రమణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా విచారణ చేపట్టారు. సుబ్రమణ్య స్వామి తరఫున సీనియర్ న్యాయవాది విభా మఖిజా వాదనలు వినిపించారు.

రామసేతును కాలుష్యం నుంచి కాపాడటంతో పాటు దాని పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని సుబ్రమణ్యస్వామి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ప్రదేశం పలువురి నమ్మకాలతో ముడిపడి ఉందని తెలిపారు. మరోవైపు 'సేతు సముద్రం షిప్ ఛానెల్ ప్రాజెక్టు' కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపిక చేసుకోవాలని, తద్వారా రామసేతుకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని పేర్కొంటూ సుబ్రమణ్య స్వామి మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ప్రస్తుతం అది సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మన్నార్, పాక్ జలసంధిని కలుపుతూ 83 కి.మీ మేర పూడిక తీసి..ఛానెల్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇది కార్యరూపం దాల్చితే రామసేతుపై తీవ్ర ప్రభావం ఉంటుందన్న ఆరోపణలు ఉన్నాయి.

రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్య స్వామి సుప్రీంకోర్టులో గతంలోనే ఓ పిల్ దాఖలు చేశారు. స్మారక చిహ్నమా? కాదా అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్లతరబడి నాన్చుతోందని తన పిటిషన్‌లో ఆక్షేపించారు. దీనిని పరిశీలించిన అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ జేబీ పార్దీవాలాల ధర్మాసనం.. దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

## రక్తహీనత నివారణలో ఏపీ.. టాప్!

(మొదటి పేజీ తరువాయి)




**పంపిణీ ఇలా..!** ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ సిరప్ ను 2025-26లో ఏప్రిల్ నుంచి జూన్ వరకు 22,99,649 మంది పిల్లల (6 నుంచి 59 నెలలు)కు ఉచితంగా అందజేశారు. ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను 30,35,641 (5-9 ఏళ్ల మధ్య పిల్లలు) మందికి అందించారు. కౌమార దశలో ఉన్న వారిలో 29,84,033 మంది, గర్భిణుల్లో 2,69,952, బాలింతల్లో 1,63,177 మందికి ఐఎఫ్ఏ మాత్రలను అందించారు.వయసుల ప్రాతిపదికన సిరప్, మాత్రల పరిమాణంలో మార్పులున్నాయి.

పనితీరును మరింత మెరుగుపరుచుకుని తొలి స్థానాన్నికైవసం చేసుకోవడం గమనార్హం. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఏపీకి రెండో ర్యాంకు లభించింది. కిందటేడాది కంటే ఈ సారి ఏపీ పనితీరు మరింత మెరుగుపడింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ పథకం అమలుకు తరచుగా సమీక్షిస్తూ వస్తున్నారు.

**5 కేటగిరిల్లో ప్రథమ స్థానం** : ఆరు కేటగిరీలకుగాను 5 కేటగిరిల్లో ఏపీ తొలిస్థానాన్ని దక్కించుకుంది. ఇండెక్స్ లో 88 శాతం వృద్ధి నమోదుతో ఏపీ తొలి ర్యాంకును దక్కించుకుంది. 6-59 నెలల కేటగిరిలో 77.3 శాతం, 5-9 ఏళ్ల కేటగిరిలో 95 శాతం, 10-19 ఏళ్ల కేటగిరిలో 94.7 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. 10-19 ఏళ్ల కౌమార దశ పిల్లల కేటగిరిలో మాత్రమే ఏపీ మూడో స్థానంలో నిలిచింది. ఈ కేటగిరిలో హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు తొలి రెండు ర్యాంకులను దక్కించుకున్నాయి.


జాతీయ స్థాయిలో తొలి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు.

రక్తహీనతను నివారించేందుకు ఎనీమియా ముక్త్ భారత్ (ఏఎంబీ) కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2018 నుంచి అమలుచేస్తోంది. పిల్లల కోసం వారి తల్లులకు ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎం.ల ద్వారా ఐఎఫ్ఏ సిరప్ బాటిళ్లను అందిస్తున్నారు. మిగిలిన వయసుల వారికి విద్యా సంస్థల్లో పంపిణీచేస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు నేరుగా ఇస్తున్నారు.

6 నుంచి 59 నెలల పిల్లలకు 1 ఎంఎల్ ఐఎఫ్ (ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్) సిరప్ వారానికి రెండుసార్లు చొప్పున 8 నుంచి పది డోసుల చొప్పున వైద్య ఆరోగ్య శాఖ అందిస్తోంది. 5-9 ఏళ్ల పిల్లలకు ఐఎఫ్ఏ మాత్రలను నెలకు నాలుగు చొప్పున ఇస్తోంది. 10-19 ఏళ్ల మధ్యన ఉన్న పిల్లలకు నెలకు నాలుగు ఐఎఫ్ఏ మాత్రలు పంపిణీ చేస్తోంది. గర్భిణిలు, బాలింతలకు 180 మాత్రలు చొప్పున ఇస్తున్నారు. గర్భం దాల్చి మూడు నెలలు దాటిన అనంతరం, ప్రసవం జరిగిన మరుసటిరోజు నుంచి ఈ మాత్రలను వైద్య ఆరోగ్య శాఖ ఉచితంగా అందిస్తోంది. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద రాష్ట్రంలో అమలవుతున్న ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులను అందించగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల్ని సమకూరుస్తోంది.

## చంద్రయాన్-5 కోసం కలిసి పనిచేస్తాం: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)



చంద్రయాన్-5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడించారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

**అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి:** భారత్, చైనా కలిసి పని చేయాల్సిన అవసరముందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత దృష్ట్యా.. ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదన్నారు. డ్రాగన్‌తో పరస్పర గౌరవం, ఆసక్తి, సున్నితత్వంతో వ్యవహరిస్తూ.. వ్యూహాత్మక, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకువెళ్లడానికి భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. జపాన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయన్నారు.

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు జపాన్ పర్యటన అనంతరం చైనాకు వెళ్లనున్నట్లు మోదీ తెలిపారు. గతేడాది ఓ కార్యక్రమంలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పలు ద్వైపాక్షిక అంశాల గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. పలు సవాళ్ల పరిష్కారానికి, కమ్యూనికేషన్‌ను మెరుగుపరుచుకోవడానికి భారత్, చైనాలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**శాంతియుత చర్చలే పరిష్కారం..** : రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని తాను ఇరుదేశాలకు సూచించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. యుద్ధం వల్ల ఇరుదేశాలు పాలన, వాతావరణం, ఆహారం, ఇందన భద్రత, ఆర్థిక ఒత్తిడి వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని.. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలు ఆయా దేశాల అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. కాబట్టి పుతిన్, జెలెన్‌స్కీ స్వయంగా చర్చించుకొని ఓ ఒప్పందానికి రావాలని సూచించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న మోదీ ఆ దేశ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది.

# నో.. ప్లాస్టిక్!

(మొదటి పేజీ తరువాయి)

వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. ఈప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ళ స్థానే స్టెయిన్ లెస్ స్టీల్,గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం 3వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ప్రారంభించారు. ఒక సారి వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్)ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్ లేదా గాజు సీసాల్లోనే మంచినీటిని తాగాలని ఉద్యోగులు అందరికీ ఉచితంగా స్టెయిన్ లెస్ స్టీల్ మంచినీటి బాటిళ్ళను పంపిణీ చేయడం జరిగింది. బయటి నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు,ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సిఆర్డిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8ఆర్వో(రివర్సు ఆస్మాసిస్)ప్లాంట్లను ఏర్పాటు చేయడంతోపాటు 32 వాటర్ డిస్పెనింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సిఎస్ విజయానంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన ఎపి సచివాలయంలో ఈనెల 15 వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించామని దశల వారీగా రాష్ట్రం అంతటా దీనిని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 5వతేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పునరుద్ఘాటించారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు.

ఆర్వో ప్లాంటులు లేదా వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్ల నుండి ఉద్యోగులు వారికి పంపిణీ చేసిన స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిళ్ళతో ఉచితంగా మంచినీరు తీసుకోవచ్చుని సిఎస్ విజయానంద్ తెలిపారు. ఎపి సచివాలయం లోని ప్రతి భవనం,అసెంబ్లీ భవనంలోను ఒక్కొక్కటి గంటకు 1000 లీటర్ల మంచినీటిని అందించే విధంగా 8 ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 500 మిల్లీ లీటర్ల వివిధ బ్రాండ్ల మంచినీటి ప్లాస్టిక్ బాటిల్ ఖరీదు 8 రూ.లు ఉండగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు ద్వారా కేవలం బాటిల్ 3రూ.లకే అందించడం జరుగు తుంది. క్యాంటీన్ లో కూడా పూర్తిగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళను నిషేధించగా ఈఆర్వో ప్లాంట్ల ద్వారా 500 మిల్లీలీటర్ల బాటిల్ ను 3రూ.లకే క్యాంటీన్ కు సరఫరా చేయనున్నారు.

ఈకార్యక్రమంలో ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,స్వఛ్చాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం కృషి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వినాయక చవితి సందర్భంగా శుక్రవారం పలు మండపాల్లో పాల్గొని పూజలు చేశారు. నల్లకుంటలోని పలు వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేసి, ప్రజలందరి జీవితాలు సుఖశాంతులతో నిండిపోవాలని గణనాథుని ప్రార్థించారు. అదే విధంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపానికి వెళ్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ "వినాయక చవితి పండుగ మనలో ఐక్యత, భక్తి, సద్విమర్శలను పెంపొందిస్తుంది. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుభిక్షం కలగాలని కోరుకుంటున్నాను. ప్రజా సంక్షేమం కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. గణనాథుని ఆశీస్సులు మన సమాజానికి న్యాయం, సమానత్వం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

## మద్యం సీసాలతో వ్యక్తి అరెస్ట్




**శ్రీశైలం, ( జర్నలిస్ట్ ఫైల్ ):** శ్రీశైలం దేవస్థానం టోల్‌గేట్ వద్ద పోలీసులు తనిఖీల్లో భారీగా మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. శ్రీశైలం సీఐ జి. ప్రసాదరావు ఆధ్వర్యంలో సిబ్బంది రాజేంద్రకుమార్, రఘునాథుడు, బాలకృష్ణ, అమర్నాథరెడ్డి, వెంకట నారాయణ, నాను నాయక్, లాలషా వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ ఘటన వెలుగుచూసింది.

ఈ క్రమంలో దండుగల మల్లికార్జున (33) అనే వ్యక్తి వద్ద నుంచి 21 బెనీస్ సూపర్ ఫైన్ విస్కీ (180ml) సీసాలు, 11 ట్రోపికానా బ్రాండీ (180ml) సీసాలుం మొత్తం 32 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతను నంద్యాల జిల్లా ఆత్మకూరు టౌన్‌కు చెందినవాడిగా, ప్రస్తుతం శ్రీశైలం వడ్డెర కాలనీలో నివసిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు శ్రీశైలం పోలీసులు వెల్లడించారు.

## శ్రీశైలం దేవస్థాన గోసంరక్షణకు విరాళం



**శ్రీశైలం, ( జర్నలిస్ట్ ఫైల్ ):** శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి భక్తులు తరచూ విరాళాలు అందజేస్తూ ఆ పుణ్యకార్యానికి తోడ్పాటునందిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఎ. బాల బ్రహ్మాచారి భక్తి శ్రద్ధలతో రూ. 1,00,116 విరాళాన్ని సమర్పించారు. గోమాతల పరిరక్షణ, పోషణ, సేవా కార్యక్రమాల కోసం ఈ నిధిని వినియోగించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకులు కె. శివప్రసాద్ స్వీకరించారు. అనంతరం దాతకు గౌరవ సూచకంగా దేవస్థానం తరఫున రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి. శ్రీశైలం గోసంరక్షణ పథకానికి అందిన ప్రతి విరాళం గోమాతల ఆహార, వైద్యసేవల ఖర్చులకు వినియోగిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. దేవస్థాన అభివృద్ధి, గోసేవలో భక్తుల సహకారం అమూల్యమని వారు అభినందించారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా ఏపీ








**విశాఖపట్నం,(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ. 5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు :** ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడి దారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ. 200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ. 10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

**ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు :** ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్, బెవరేజెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను కూడా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అలాగే అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్ల పై దృష్టి పెడుతున్నామని సీఎం తెలిపారు. మరోవైపు భారత్ లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్ గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ పై చర్చలు :** ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్ లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అలాగే ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు.

పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు చోటు చేసుకున్నాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతి దారులు, నిపుణులు హాజరయ్యారు.

# కమ్మనైన భాష మన తెలుగు భాష



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల నందు తెలుగు భాషా దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ లక్ష్మణస్వామి రెడ్డి అధ్యక్షతన సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు తెలుగు భాషా దినోత్సవం అంతర్జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మొదటిగా తెలుగు తల్లి చిత్రపటానికి హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన పెరేడ్ ప్రదర్శన ఆకట్టుకుంది అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఓ లక్ష్మణస్వామి రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష చాలా విశిష్టమైనదని దానిని మనమందరం పరిరక్షించుకోవాలని మన మాతృభాషను మనం కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ అమ్మకు వందనం మన తెలుగు భాషకు వందనం తెలుగు భాష గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనని ప్రపంచంలోనే ఎక్కువ అక్షరమాల కలిగిన మన తెలుగు భాష పాలకన్న పంచదార కన్నా తేనెకన్న కమ్మనైన భాష మన తెలుగు భాష అని రాతిలో అతి మధురమైన భాష తెలుగు భాష వినసొంపుగా ఉంటుందని భారత దేశంలో మాతృభాషలలో తెలుగు భాష నాలుగవ స్థానంలో ఉందని ప్రపంచవ్యాప్తంగా సుమారు ఎనిమిది కోట్ల మంది తెలుగు భాష మాట్లాడుతున్నారని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మూడు ఆలయాల వలన తెలుగు భాషకు పేరు వచ్చిందని ఆ మూడు ఆలయాల్లో కరీంనగర్ జిల్లాలో కాళేశ్వర స్వామి ఆలయం కర్నూలు జిల్లాలో శ్రీశైలం మరియు తూర్పుగోదావరి జిల్లాలో భీమేశ్వర ఆలయం ఈ మూడు ఆలయాల మధ్య ఉన్న ప్రదేశాన్ని త్రిలింగంగా అనేవారు ఈ త్రిలింగం అనే పదం నుండి తెలింగ, తెలుంగు, తెలుగు వచ్చిందని వారు చెప్పారు తెలుగు భాష అజంత భాషని అనగా దాదాపు ప్రతి పదం ఒక అచ్చుతో అంతమవుతుందని మన తెలుగు గురించి 15వ శతాబ్దం విదేశీయాత్రికుడు ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని వర్ణించాడని శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగులో కీర్తించాడని ఆయన పేర్కొన్నారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను ఒకప్పుడు ఇక్కడ విద్యార్థిని గుర్తు చేసుకుంటూ తెలుగు భాష తల్లి వంటి భాషని తల్లికి మన మదిలో మరణం ఉండదని అలాగే మన తల్లి లాంటి తెలుగు భాషకు మరణం ఉండదని తెలుగు భాషను మనమందరం మాట్లాడుతూ భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన తెలిపారు అనంతరం తెలుగు భాషా,దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డిని మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పుష్పలత ను పాఠశాల అధ్యాపకులు సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి విజయలక్ష్మి ఎలిజిబిత్ రాణి కమలాంబి కే ఓబులేష్ సంధ్యారాణి కే సుమతి పరిమళ కళాభారతి చెన్నమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తెనాలి నుండి శివలింగాకృత మహాలడ్డూ ప్రసాద నివేదన



**తెనాలి29(జర్నలిస్ట్ ఫైల్)** సిద్ధిబుద్ధి గణపతిని ఆర్తిమీర ఆరాధించే క్రమంలో, విశాఖ, గాజువాక, లంకగ్రౌండ్స్ లో, లక్షచీరలతో గణపతిని రూపొందించి పూజిస్తుంటె, ఆస్వామికి సమర్పించే లడ్డు ప్రసాదం ఆంధ్రా ప్యారీస్ తెనాలి నుండి శివలింగాకృత భారీలడ్డుగా తరలి వెళ్ళిన వైనమిది. తెనాలి గుంటూరు రహదారిలో, ఇండస్ట్రియల్ ఏరియాలోగల, నాగసాయి ఫుడ్ ప్రొడక్ట్స్, మిర్చి స్నాక్స్ యాజమాన్యం రెండువేల కిలోల లడ్డు బూందీతో, 15 మంది పనివారు, నాలుగు రోజులు శ్రమించి, శివలింగ కృతి మహాలడ్డు ప్రసాదాన్ని ఎంతో కళాత్మకంగా రూపొందించారు. శుక్రవారం భక్తుల సందర్శనార్థం మిర్చి స్నాక్స్ ప్రాంగణంలో శివలింగా కృతి మహా లడ్డు ప్రసాద ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మిర్చి స్నాక్స్ నిర్వాహకులు కిషోర్ మీడియాతో మాట్లాడుతూ శివలింగాకృతి, మహా లడ్డు ప్రసాదాన్ని విశాఖ గాజువాక లంక గ్రౌండ్స్ లో శ్రీ సుందర వస్త్ర మహాగణపతికి మహా ప్రసాదంగా సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ విశిష్టమైన శివలింగా కృత మహా లడ్డు ప్రసాదం చూపర్లను విశేషంగా ఆకట్టుకుంది. మహా లడ్డు ప్రసాదాన్ని భక్తి పూర్వకంగా సమర్పించడంలో కళాత్మకతను చాటుకున్న మిర్చిస్నాక్స్ యాజమాన్యానికి విశిష్ట వస్త్ర గణపతి ఆశీస్సులు లభించాలని ఆశిద్దాం.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాలు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి దేవస్థానం సెంటర్లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళగిరి బ్రాంచ్ లో దేశవ్యాప్తంగా జరుగుతున్న మెగా ఎమ్మెస్ఎంఈ క్రెడిట్ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖాతాదారులకు రుణాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ముంబై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఏడీ శ్రీనివాస్ హాజరై రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 114 సంవత్సరాలు, మంగళగిరిలో బ్రాంచ్ ప్రారంభించి 14 సంవత్సరాలు అవుతుందన్నారు. బ్రాంచి ప్రారంభించిన 14 సంవత్సరాల్లో మంచి అభివృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. బ్రాంచ్ లో కోటిన్నర రూపాయల రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఔట్రీచ్ ప్రోగ్రాం ల వలన బ్యాంక్ గురించి ప్రజలకు తెలుస్తుందని కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ హెడ్ పీ సతీష్, డీబీఎన్ గ్రూపు సంస్థల చైర్మన్ దేవతి భావనారాయణ, మంగళగిరి, కొల్లిపర, కుంచనపల్లి బ్రాంచ్ హెడ్ లు ఐ ప్రభు కిరణ్, వాసు నాయక్, ఏ నందగోపాల్, ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ డైరెక్టర్ శిందే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ విఘ్నాలు తొలగిపోవాలి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** ప్రతి ఇంటా సర్వ విఘ్నాలు తొలగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. వినాయకచవితి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాలను శుక్రవారం ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో వినాయక విగ్రహాలకు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నదానం చేసి, వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయకచవితి పండుగ సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ ద్వారా ఐకమత్యం పెరుగుతుందని, పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా వినాయక ఉత్సవాలు జరపాలి : గుంటూరు ఎస్పీ



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** వినాయక విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరగాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు.

శుక్రవారం ఆయన జిల్లాలో పలు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన చేసి, వినాయక విగ్రహాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండవరం, గొడవర్రు గ్రామాల్లో స్థానికులతో మాట్లాడి ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఊరేగింపులు, నిమజ్జనాల తేదీలు, సమయాలు, మార్గాలు, సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు ముందస్తుగా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీస్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ప్రతి విగ్రహ ఊరేగింపు, నిమజ్జన వద్ద తగినంత మంది సిబ్బందిని మోహరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్డులో ఏర్పాటు చేసిన 90 అడుగుల ఎత్తైన మట్టి వినాయక విగ్రహాన్ని దర్శించి, చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షించారు. భక్తుల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో నల్లపాడు సీఐ వంశీధర్, పొన్నూరు రూరల్ సీఐ కోటేశ్వరరావు, చేబ్రోలు ఎస్సై వీర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో అన్న ప్రసాద వితరణ...



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** పెదవడ్లపూడి చైతన్య నగర్లో బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహం వద్ద స్వామి వారి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం చైర్మన్ జవ్వాది మాట్లాడారు. చైతన్య నగర్లో బాల గణపతి యూత్ గత 33 సంవత్సరాల నుంచి చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ 12 సంవత్సరాల నుంచి ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కులమతాలకు అతీతంగా ఐక్యంగా పెదవడ్లపూడిలో గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గం, రాష్ట్రంలోని ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండే విధంగా ప్రజలకు స్వామి వారి దీవెనలు అనుగ్రహించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ సీనియర్ నాయకులు మాదల రమేష్, యూత్ ప్రతినిధులు ఓదూరు రత్తయ్య, కూర్రేటి ఏసుబాబు, కూసు ఆంజనేయులు, మాసిరెడ్డి ఏసుబాబు, కర్రీ సాంబశివరావు, ఓదూరు వెంకన్న, గంటా ప్రవీణ్ కుమార్, చంటి, చౌటపల్లి వెంకటేశ్వర్లు, నందికోల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితి పందిరిలో అన్నదానం

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి ఆటోనగర్ రోడ్ లో గల ఏపీఐఐసీ కార్యాలయం నందు మోటార్ మెకానిక్ యూనియన్ వారు గణపతి ఉత్సవాలలో భాగంగా ఈ రోజున అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు గారు గణపతిని పూజించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోటార్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

# బాల బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## మైలవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం శైలజ



మైలవరం, ఆగస్టు 29(జర్నలిస్ట్‌ఫైల్):

మైలవరం 28 ఆగస్టు విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత సమాజంలో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మైలవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం శైలజ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్జి శైలజ పాల్గొని బాల్య వివాహాలు దానివల్ల జరుగు సమస్యలు చట్టాలలో శిక్షలు బాల్యంలోనే ప్రెగ్నెన్సీ దానివల్ల వచ్చే సమస్యలు శారీరకంగా మానసికంగా వచ్చే సమస్యలు పిల్లలపై లైంగిక వేధింపులు ఫోక్సో యాక్ట్ శిక్షలు గురించి తెలియజేశారు. ఈ సమావేశానికి మైలవరం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుద్ధవరపు వెంకట్రావు అధ్యక్షత వహించగా మైలవరం ఎస్సై కే సుధాకర్ ఏపీపీ కృష్ణ కిషోర్ జూనియర్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



జి.కొండూరు, ఆగస్టు 29(జర్నలిస్ట్‌ఫైల్):

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం జి.కొండూరు మండలం హెచ్.ముత్యాలంపాడు బ్రిడ్జి వద్ద రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులతో కలిసి వరద పరిస్థితిని పరిశీలించారు. అదేవిధంగా వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద పరిస్థితిని కూడా పరిశీలించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

# ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

- అవసరమైన ప్రాంతాలలో సహాయ చర్యలు కేంద్రాలు పక్కాగా ఏర్పాటు చేయాలి
- త్రాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర మంత్రి పార్థసారధి

ఆగిరిపల్లి,ఆగస్టు 29(జర్నలిస్ట్‌ఫైల్):



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఏలూరు జిల్లా అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితిపై అధికారులను మంత్రి పార్థసారథి ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రెండు రోజులు నుండి జిల్లాలో కురువనున్న వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముం దస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మండల అధికారులు సమన్వాయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశిం చారు.రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్,అగ్రికల్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్&బి, అధికారులందరూ అప్రమత్తతో ఉండి సమన్వయంతో పని చేసి నివారణ చర్యలు నిర్వహించాలన్నారు. భారీ వర్షాల కారణంగా వాగులు, కల్వర్టులు, కాజ్ వే ల వద్ద వరద నీటి ఉధృతి కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యానవనాలు, తదితర పంట నష్ట వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు. భారీ వర్షాల కారణంగా చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా తక్షణమే చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పార్థసారధి ఆదేశించారు.

# వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తం

- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సూచనలను పాటించండి
- కచ్చిత సమాచారానికి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి కాల్ చేయొచ్చు
- 91549 70454 కంట్రోల్ రూమ్ లో 24/7 సమన్వయశాఖల సిబ్బంది
- కృష్ణానది, బుడమేరు, మున్నేరులో ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ఆగస్టు 29(జర్నలిస్ట్‌ఫైల్):

జిల్లాలో వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) నుంచి జిల్లాలో వర్షాలు, వరదల పరిస్థితిని సమీక్షించారు. రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24%శ%7 ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, వరద స్పందన బృందాలు క్రియాశీలంగా ఉన్నాయన్నారు. కృష్ణా వరద నీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 95 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామన్నారు. ఎగువున కురిసిన వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంకకు చెందిన కుటుంబాలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని.. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక బృందాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఈ వాగుల్లో ప్రవాహాలు సాధారణంగానే ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విజయవాడ నగరంలో వర్షాలు కురిసే సమయంలో డ్రెయిన్ల నుండి వర్షపు నీటిని బయటకు పంపడానికి.. నీటిపారుదల శాఖతో సమన్వయంతో ఏలూరు, రైవాస్ ప్రధాన కాలువల నీటి మట్టాన్ని తగ్గించడం జరుగుతోందని వివరించారు. కొండ ప్రాంతాల ప్రజలను నగరపాలక సంస్థ సిబ్బంది సహాయంతో అప్రమత్తం చేశామని.. వర్షాలు పడే సమయంలో కొండ చరియలు విరిగి పడే ప్రమాదమున్నందున.. పునరావాస కేంద్రాలకు రావాలని, దాదాపు 32 పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ముందు జాగ్ర త్తగా తీసుకుంటున్న చర్యల్లో ప్రజలు.. అధికారులు, సిబ్బందికి సహకరించాలని, హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

91549 70454తో కమాండ్ కంట్రోల్ కేంద్రం:

వర్షాలు వరదల నేపథ్యంలో 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని.. ఇందులో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత వర్షపాతం నమోదైంది? వాగుల్లో ప్రవాహ పరిస్థితి ఎలా ఉంది? ఇలా వివిధ అంశాలను నిరంతరం సేకరిస్తున్నట్లు తెలిపారు. రియల్ టైమ్ సమాచారం అందుబాటులో ఉన్నందున ప్రజలు సమాచారం కోసమైనా, సహాయానికైనా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేయొచ్చని సూచించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అయితే జాగ్రత్తగా ఉండాలని, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# విద్యుత్తు అమరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి

మైలవరం, ఆగస్టు 29(జర్నలిస్ట్‌ఫైల్):

2000 సంవత్సరంలో నాటి టిడిపి ప్రభుత్వం విద్యుత్ బారాలు తగ్గించాలని ఆందోళన చేస్తున్న ప్రజలపై కాల్పులు జరిపి ముగ్గురుని పొట్టన పెట్టుకుందని, నేడు విద్యుత్ అమరులకు నివాళులర్పిస్తూ వారి స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మైలవరంలో గురువారం ఉదయం అమరులకు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లకుప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడిందన్నారు.

అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి లోకేష్, ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగించడం రాష్ట్ర ప్రజలను నమ్మకద్రోహం చేయడమే అవుతుందన్నారు. విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో కూటమి నాయకులు హామీ ఇచ్చారు. కానీ, సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపారని తెలిపారు. మొత్తం 4రకాల సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు



చేస్తున్నారని తెలిపారు. దీంతో బిల్లులు అధికంగా వస్తున్నాయ స్మార్ట్ మీటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయన్నారు. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల-17వేల వరకు దశలవారీగా వినియోగదారులమైన మాపైనే మోపడం మరింత దారుణమన్నారు. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయ మన్నారు. ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుందన్నారు. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారితనం ఉండదని తెలిపారు. అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల కమిటీ సభ్యులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, ఎస్ ఇసాక్ , లంక వెంకటేశ్వరావు, సిహెచ్ సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు బుద్ధవరపు వెంకట్రావు, వి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ క కార్యదర్శి సురేష్ బాబు, సిఐటీయు సిఐటీయు నాయకులు ఎస్ ఇసాక్, కోట సురేష్, ఎస్ విజయ్, రైతు సంఘం నాయకులు రావుల సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లంక వెంకటేశ్వరరావు, హకర్స్ యూనియన్ నాయకులు గంట శివ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి





- అభివృద్ధికి విఘ్నాలు తొలగిపోవాలి
- గణనాధుని సంపూర్ణ అనుగ్రహం ప్రజలపై ఉండాలి
- కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ

విజయవాడ, ఆగస్టు 29(జర్నలిస్ట్‌ఫైల్):

గణనాథుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం ద్వారా సుఖసంతోషాలు, ప్రశాంతత, పాడిపంటలతో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని ఎలాంటి విఘ్నాలు లేకుండా రాష్ట్రాభివృద్ధికి విఘ్న నాయకుడి ఆశీస్సులు ఎల్లవేళలా లభించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ అన్నారు. తాడేపల్లి లోని ఆర్. ఎల్. గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడికి ఎంతో ఇష్టమైన ఉండ్రాళ్లను భక్తితో సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, ఉపాధి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగేందుకు విఘ్నాధిపతి అను గ్రహం మెండుగా ఉండేలా రాష్ట్రవ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహింస్తున్నారని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా సంపూర్ణ సహకారం అందించడం అభినంద నీయమన్నారు. ప్రత్యేకించి ఎన్టీఆర్ జిల్లాలో విఘ్నేశ్వ రుని నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవ నిర్వహణ వేదికలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఒకే రోజు 7730 మట్టి విగ్రహాల ను తయారు చేసి వరల్డ్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందన్నారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం లోకమాన్య బాలగంగాధర తిలక్ 1893లో ప్రారంభించిన ఈ సాంప్రదాయం మును ముందు కొనసాగేందుకు నవరాత్రి ఉత్సవాల నిర్వహణ ఆయా ప్రాంతాలలో ఉన్న నివాసితులు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్. ఎల్. గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ కమిటీ గౌరవ సలహాదారు గొట్టుముక్కల రామారావు, అధ్యక్ష, కార్యదర్శులు మల్నీడి మధుబాబు, ఎ.వి. సూర్యనారాయణ, సభ్యులు సుధాకరరావు, సుంకర శ్రీనివాసరావు, జి.మణికుమార్, సి హెచ్. సతీష్, ఉయ్యూరు కోటేశ్వరరావు, కంటే రామ్మోహన్, వి.వి. ప్రసాద్, పి ఉపేంద్ర, ఎవికె ప్రసాద్, సతీష్ కుమార్, కల్నల్ రాంబాబు, ఎన్.ఎస్. రావు యార్లగడ్డ రవీంద్ర బాబు తదితరులు అపార్ట్మెంట్ వాసులు భక్తులు పాల్గొన్నారు.

# 'నోబెల్' కోసం ట్రంప్ స్వయంగా లాబీయింగ్!

## ఆయనను శాంతి దూతగా చిత్రించేందుకు నడుం బిగించిన కేబినెట్ సభ్యులు



**వాషింగ్టన్, ఆగస్టు 29:** ప్రతిష్మాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన కేబినెట్‌సభ్యులు మును పెన్నడూ లేని విధంగా తీవ్రంగా ప్రయత్నిస్తుం డటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశ మైంది. బహుమతి కోసం ఏకంగా అధ్యక్షుడే రంగంలోకి దిగి బహిరంగంగా లాబీయింగ్ చేయ డంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అక్టోబర్‌లో విజేతను ప్రకటించేందుకు నోబెల్ కమిటీ చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం.
ట్రంప్‌ను ఒక శాంతి దూతగా చిత్రీకరించేందుకు ఆయన కేబినెట్ సభ్యులు నడుం బిగించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ నోబెల్ బహుమతికి మీరే అత్యంత అర్హులైన అభ్యర్థిఅని ట్రంప్‌ను ఉద్దేశించి వ్యాఖ్యా నించారు. మరోవైపు, లేబర్‌సెక్రటరీ లోరి ఛావేజ్ డి రేమర్ తన కార్యాలయంలో ట్రంప్ భారీ ఫ్లెక్సీని ఏర్పాటుచేసి ఆయనను అమెరికా కార్మి కుల కోసం వచ్చిన పరివర్తనాత్మక అధ్యక్షుడని కొనియాడారు. ట్రంప్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించిందని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. ఈ ప్రశంసల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి. ఈ లాబీయింగ్ మరో స్థాయికి చేరింది అనడానికి ట్రంప్‌స్వయంగా చేసిన ఫోన్ నిద ర్శనం. గతనెలలో ఆయన నార్వే ఆర్థిక మంత్రికి ఫోన్ చేసి టారిఫ్ చర్చల మధ్యలో నోబెల్ నామినేషన్ గురించి నేరుగా ప్రస్తావించినట్లు నార్వేజియన్ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు, ట్రంప్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ ఘాటుగా స్పందిస్తూ అమెరికన్ పౌరులపై మెరైన్లను ప్రయోగించిన వ్యక్తికి శాంతి బహుమతి ఇవ్వడం సరికాదు. ఆయన దేశానికి శాంతిని కాదు, యుద్ధ వాతావరణాన్ని తెచ్చారని ఆరోపించారు. ఇజ్రాయెల్ జర్నలిస్ట్ గిడియాన్ లేవీ మరో అడుగు ముందుకేసి ట్రంప్ స్థానం నోబెల్ అవార్డు వేదికపై కాదు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులోనని ఎద్దేవాచేశారు. ఈ విమ ర్శలకు బలం చేకూరుస్తూ, నార్వే నోబెల్ కమిటీలోని ఐదుగురిలో ముగ్గురు సభ్యులు ట్రంప్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలు స్తోంది. ట్రంప్ తన రెండవ సారిపదవీకాలంలో అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తు న్నారు, మీడియాపై వందకు పైగా దాడులు చేశారని కమిటీచైర్మన్ జోర్గెన్ ఫ్రైడ్నెస్ పేర్కొ న్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్‌కు శాంతి బహుమతి దక్కే అవకాశాలు దాదాపు లేనట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఒక బహుమతి కోసం అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి, ఆయన కేబినెట్ ఇంత బహిరం గంగా లాబీయింగ్ చేయడం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.



# భారత్ సరే అంటే 25 శాతం సుంకాలే!

## రష్యానుంచి చమురు కొనుగోలును నిలిపివేయాలంటున్న అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 29:** రష్యానుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చేం దుకు సుంకాల మోత మోగిస్తున్న అమెరికా తన అక్కసు వెళ్లగక్కింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఇండియానే కారణ మని శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. దీనిని 'మోడీ యుద్ధంగా' అభి వర్ణించారు. రాయితీపై భారత్ ముడిచమురు కొనుగోలు చేయడమే మాస్కో దూకుడుకు ఆజ్యం పోసిందని ఆయన విమర్శించారు. భారత్ చర్యల వల్ల అమెరికా పన్ను చెల్లింపుదా రులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తే.. అమె రికా విధిస్తున్న సుంకాలను 25శాతం తగ్గించు కోవచ్చని చెప్పారు. భారత్‌పై అమెరికా విధించిన 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమలు లోకి వచ్చిన నేపథ్యంలో బ్లూమ్‌బెర్గ్ టెలి విజన్‌తో పీటర్ నవారో మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ.. ఇరు దేశాల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనా లంటే.. భారత్ కూడా అందుకు సహకరించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒకవేళ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును నిలిపి వేస్తే.. 25 శాతం సుంకాలను పునరుద్ధరిస్తారా? అని ప్రశ్నించగా.. భారత్ ఆ దిశగా చర్యలు తీసుకున్న తర్వాతి రోజు నుంచే 25 శాతం సుంకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. భారత్ తీరు ఆశ్చర్యంగా ఉందని, ప్రధాని మోడీ వంటి పరిణతి చెందిన నాయకుడు ఎందుకలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.
ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యాకు భారత్ పరోక్షంగా సాయం చేస్తోందని పీటర్ ఆరోపిం చారు. రాయితీపైపెద్ద మొత్తంలో ఇండియా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ మొత్తాన్ని మాస్కో ఉక్రెయిన్‌ను అణిచివేసేందుకు ఉపయో గిస్తోందని విమర్శించారు. పీటర్ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఇదే తొలిసారి కాదు. రష్యా ముడి చమురును శుద్ధి చేస్తూ న్యూఢిల్లీ రిఫైనరీ భారీ లాభాలను ఆర్జించిందని గతవారం నవారో విమర్శించారు. భారత్ అమెరికాకు విక్రయిస్తున్న వస్తువుల ద్వారావచ్చిన సొమ్మును రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు వినియోగిస్తోం దని తద్వారా భారీ లాభాలు ఆర్జిస్తోందని ఆరో పించారు. రష్యా ఆ సొమ్మును ఉక్రెయిన్ వినాశ నానికి వాడుతోందని దుయ్యబట్టారు.

# 17వ బిడ్డకు జన్మనిచ్చిన రాజస్థాన్ మహిళ

**జైపూర్, ఆగస్టు 29:** ఒక మహిళ 55 ఏళ్ల వయ స్సులో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ బిడ్డను ప్రసవిం చింది. ఆమెకు 17వ కాన్పు అని తెలుసుకుని డాక్టర్లు షాకయ్యారు. అయితే 17 మంది సంతానంలో పుట్టిన వెంటనే ఐదుగురు పిల్లలు మరణించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లీలావాస్ గ్రామానికి చెందిన కవారా రామ్ భార్య అయిన 55 ఏళ్ల రేఖ బుధవారం జాడోల్ బ్లాక్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. కాగా, కవారా, రేఖ దంపతులు ఇప్పటి వరకు 17 మంది పిల్లలను కన్నారు. అయితే నలుగురు మగ, ఒక ఆడ బిడ్డపుట్టిన వెంటనేమరణించారు. ప్రస్తుతం ఈ దంపతులకు 12 మంది పిల్లలు ఉన్నారు. ఏడుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. 11 మందికి పెళ్లిళ్లు కావడంతోపాటు ఒక్కొక్కరికి ఇద్దరు నుంచి ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీంతో 17వ బిడ్డకు రేఖ జన్మనివ్వకముందే ఆమెకు మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు.

# కీవ్‌పై 598 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా



**కీవ్, ఆగస్టు 29:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఆగడం లేదు. ఆ రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ఓ వైపు అమెరికా ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఫలితం పెద్దగా కనిపించడం లేదు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంపై గురువారం రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 598 డ్రోన్లు, 31 తేలికపాటి క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్సు వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో 12మంది ప్రాణాలు కోల్పోగా.. 48 మందికి గాయాలైనట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మృతుల్లో 2, 14, 17 యేళ్ల వయసున్న ముగ్గురు చిన్నారులుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. మూడే ళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయతానలు చేస్తున్నారు. ఇరు దేశాల అధ్యక్షులతో మంతనాలు సాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్న క్రమంలో ఇటీవల రష్యా చేపట్టిన అతిపెద్ద దాడి ఇదే. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. తాజా ఘటనను ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండిం చారు. చర్చలకు రాకుండా రష్యా బాలిస్టిక్ క్షిపణులను వినియోగిస్తోందని మండిపడ్డారు. 'శాంతిని కోరుకునే యావత్ ప్రపంచం తాజా ఘటనపై స్పందించారు. గతంలో చాలామంది శాంతి మంత్రం జపించారు. ఇప్పుడు మాత్రం మిన్నకుండిపోతున్నారు.' అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.
కీవ్ నగరంలోని దాదాపు 20 ప్రాంతాల్లో డ్రోన్ దాడులు జరిగినట్లు తెలు స్తోంది. సుమారు 100 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. మరోవైపు 563 డ్రోన్లను, 26 క్షిపణులను విజయవంతంగా నేల కూల్చినట్లు ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ వెల్లడించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పెంపు సహా, మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ కూడా ప్రస్తావించారు. 'యుద్ధాన్ని ముగించేందుకు ఇచ్చిన అన్ని గడువులను రష్యా ఇప్పటికే అతిక్రమించింది. ఇరు దేశాల మధ్య శాంతి కుదిర్చేందుకు చేసిన దౌత్య ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి' అని అన్నారు. జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా చేసిన ప్రతిపాదనను పుతిన్ తిరస్కరించడంపై ఇటీవల ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యక్ష చర్చ లకు షెడ్యూలు ఖరారు కాకపోతే రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని గత శుక్రవారం ట్రంప్ వ్యాఖ్యానించారు.
మరోవైపు గురువారం రాత్రి ఉక్రెయిన్‌కు చెందిన 102 డ్రోన్లను నేల కూల్చినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలోని నైరుతి భాగమే లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు దిగుతున్నట్లు పేర్కొంది. క్రాస్‌నోదార్ ప్రాంతంలోని అఫిప్‌స్కీ చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికారణంగా మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమర రీజియన్‌లోని మరో చమురు శుద్ధి కేంద్రంపైనా ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసినట్లు తెలు స్తోంది. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసేందుకు..చమురుశుద్ధి కేంద్రాలనే ఉక్రెయిన్ ప్రధానంగా ఎంచుకుంటోంది.

# స్కూటీపై పడిన కంటైనర్.. ముగ్గురు మృతి

**అహ్మదాబాద్, ఆగస్టు 29:** హైవేపై వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ అదుపుతప్పి అటుగా వెళ్తున్న స్కూటర్‌పై పడింది. దీంతో స్కూటర్‌పై ఉన్న ముగ్గురు యువకులు దానికింద నలిగి నుజ్జయి మరణిం చారు. గుజరాత్‌లోని కచ్‌జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం ముంద్రా-అంజార్ హైవేలోని ఖేడోయ్ గ్రామం సమీపంలో వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ బోల్తా పడింది. ట్రాలీ వాహనంనుంచి ఊడిన కంటైనర్ అటుగావెళ్తున్న యాక్టివా స్కూటర్‌పై పడింది. దానిపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు భారీ కంటైనర్ కింద నలిగి నుజ్జునుజ్జయి మరణించారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. క్రేన్‌ను రప్పించి కంటైనర్‌ను తొలగించారు. దాని కింద పడి నలిగి మరణించిన ఇద్దరిని నాయిక్తి, అభిషేక్‌గా గుర్తించారు.

# బీహార్ మంత్రిని వెంటాడిన గామస్తులు!

**పాట్నా, ఆగస్టు 29:** మంత్రి తీరుపై జనం ఆగ్ర హించారు. గ్రామ సందర్శనకు వచ్చిన ఆయ నపై దాడికి ప్రయత్నించారు. తప్పించుకుని పారిపోయిన మంత్రిని కిలోమీటరు దూరం వరకు వెంబడించి తరిమారు.ఎన్డీయే పాలిత బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. గతవారం రోడ్డు ప్రమాదంలో 9 మంది వ్యక్తులు మర ణించారు. ఈ నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి బుధవారం ఉదయం జోగిపూర్ మలవాన్ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపేందుకు వారి ఇళ్ల వద్దకు వెళ్లారు. కాగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేను వారు చుట్టుముట్టారు. గ్రామాన్ని ఆలస్యంగా సందర్శించడం, బాధిత కుటుం బాలపట్ల సానుభూతి చూపకపోవడం,ఎలాంటి పరిహారం ఇవ్వకపోవడంపై జనం ఆగ్రహిం చారు. అధికారజెడియూనేతలపై దాడికి ప్రయ త్నించారు. జనందాడినుంచి మంత్రి తప్పించు కోగా ఆయన బాడిగార్డు గాయపడ్డాడు. అనం తరం మంత్రి శ్రావణ్ కుమార్ తన కాన్వాయ్ వరకు పరుగెత్తారు. వాహనాల్లో పారిపోతున్న మంత్రి, ఎమ్మెల్యేను కిలోమీటరు దూరం వరకు గ్రామస్తులు వెంబడించి తరిమారు. అప్రమత్తమైన పోలీసులు జనాన్ని చెదర గొట్టారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

# గల్వాన్ తర్వాత తొలిసారి జిన్‌పింగ్, మోడీ ద్వైపాక్షిక భేటీ!



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఆదివారం ఈ ద్వైపాక్షిక భేటీ జరగనుంది. జపాన్‌లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోడీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవా ధీన రేఖ (ఎల్ఏసి) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగ నుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేదాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు.
ఈ సమావేశం అనంతరం ప్రధాని మోడీ స్పందిస్తూ, గతేదాది అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నానని 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు. ప్రధాని మోడీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపు నిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జూఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయ వంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోద యోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేసినట్లు పిఎంఒ వెల్లడించింది.

# సంక్షిప్తంగా..

## నేపాల్‌లో పెరుగుతున్న కలరా కేసులు



**ఖాట్మండు** నేపాల్‌లోని పార్సా జిల్లాలో కలరా వ్యాధి వ్యాపిస్తున్నది. వారం నుంచి ఆ కేసులు ఎక్కువయ్యాయి. ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందారు. సుమారు 300 మంది అతిసారంతో ఆస్పత్రి పాలయ్యారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నది. శుక్రవారం నుంచి బిర్‌కుంజ్ మెట్రో పాలిటన్ సిటీ ఆస్పత్రిలో డయేరియా వ్యాధి లక్షణాలతో చేరు తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ర్యాపిడ్ టెస్టుల ద్వారా కలరా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. యాంటీజెన్ పరీక్షలో విబ్రియో కలరా 01 పాజిటివ్‌గా వస్తున్నారు. కాఠ్మాండులోని సెంట్రల్ ల్యాబ్ కూడా ఈ వ్యాధిని ధ్రువీకరించింది. కలరాకు చెందిన సీరో టైప్ బ్యాక్టీరియా వల్ల బంగ్లాదేశ్‌లోనూ తీవ్ర స్థాయి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నట్లు బిర్‌గుంజ్ ఆస్పత్రి డాక్టర్లు అంచనా వేశారు. బిర్‌గుంజ్‌లోని కొన్ని వార్డుల్లో కేసులు అధికంగా ఉన్నాయి. కొందరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురవుతున్నట్లు తెలుస్తోంది.

## అమెరికా ఉత్పత్తుల విక్రయాలపై పంజాబ్ వర్సిటీ బ్యాన్!

**అమృత్‌సర్, ఆగస్టు 29:** అమెరికా విధించిన భారీ దిగుమతి సుంకాలకు వ్యతిరేకంగా పంజాబ్‌కు చెందిన ఓ ప్రముఖ విశ్వవిద్యాలయం సంచలన నిర్ణయం తీసుకుంది. తమ క్యాంపస్‌లో కోకాకోలా, పెప్సీ వంటి అమెరికన్ శీతల పానీయాల అమ్మకాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్ష వైఖరికి నిరసనగా దీనిని స్వదేశీ 2.0 ఉద్యమంగా అభివర్ణించింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారతీయ వస్తువు లపై అమెరికా ఏకంగా 50 శాతం సుంకాలను విధించింది. పెంచిన ఈ సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూని వర్సిటీ (ఎల్‌పియూ) ఈ నిరసనకు పిలుపునిచ్చింది. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ వర్సిటీలలో ఒకటైన ఎల్‌పియూ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వర్సిటీ ఛాన్సలర్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ స్పందించారు. అమెరికా చర్యను ఆర్థిక దౌర్జన్యంగా ఆయన అభివర్ణించారు.

## కిడ్నాప్ కేసులో కేరళ నటికి ఊరట!

**తిరువనంతపురం, ఆగస్టు 29:** కిడ్నాప్, దాడి కేసులో ప్రముఖ నటి లక్ష్మీ మీనన్‌కు కేరళ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఓ ఐటీ ఉద్యోగిని అపహరించి, దాడి చేశారన్న ఆరోపణలపై ఆమెతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 17 వరకు ఆమెను అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశిస్తూ ఉన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కొచ్చిలోని వెలాసిటీ అనే పబ్‌లో లక్ష్మీమీనన్ స్నేహితులకు, ఓ ఐటీ ఉద్యోగికి మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం పబ్ నుంచి బయటకు వచ్చిన ఆ ఉద్యోగి కారును రైల్వే బ్రిడ్జి సమీపంలో అడ్డగించి, వాహనంలో నుంచి బలవంతంగా బయటకు లాగారని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనను దుర్భాషలాడుతూ వారి కారులోకి ఎక్కించుకుని, దాడికి యత్నించి, ఆ తర్వాత అర్ధరాత్రి వదిలిపెట్టారని ఆరోపించాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు లక్ష్మీమీనన్‌తో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అదే సమయంలో ఈ గొడవకు సంబంధించిందంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## బిక్షాటనను నిషేధించిన మిజోరం

**ఐజ్వాల్, ఆగస్టు 29:** మిజోరం రాష్ట్రాన్ని యాచకులు లేని ప్రాంతంగా మార్చే దిశగా అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ రూపొందించిన మిజోరం యాచక నిషేధ బిల్లు, 2025ను అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. కేవలం నిషేధించడమే కాకుండా, యాచకులకు పునరావాసం కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న సైరంగ్‌సిహ్ము రైల్వే లైన్ ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబర్ 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలు మార్గాన్ని ప్రారంభించనున్నారు. కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే ఇతర రాష్ట్రాల నుంచి యాచకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ముందస్తు చర్యగా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం, ప్రభుత్వం ఒక రిలీఫ్ బోర్డును, ఒక రిసీవింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. భిక్షాటన చేస్తూ పట్టుబడిన వారిని ఈ కేంద్రంలో తాత్కాలికంగా ఉంచి, 24 గంటల్లోగా వారి స్వస్థలాలకు లేదా వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపిస్తారు. పునరావాసం కల్పించి, రాష్ట్రాన్ని యాచక రహితంగా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు.

# విదేశీ విద్యార్థులకు నాలుగేళ్లవరకే అనుమతి!

## స్టూడెంట్ వీసాలపై ఆంక్షలు పెంచిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 29:** అమెరికాలో చదువుకుం టున్న, ఉన్నత చదువుల కోసం వెళ్లే ప్రయ త్నాల్లో ఉన్న విద్యార్థులకు ట్రంప్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే వీసాలపై పలు ఆంక్షలు అమలు చేస్తున్న అమెరికా తాజాగా మరో కీలక సవరణకు ప్రతిపాదనలు చేసింది. విదేశీ విద్యార్థులు తమ దేశంలో ఎక్కువ కాలం ఉండిపోకుండా కట్టడి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీచేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. స్టూడెంట్ వీసాపై వచ్చిన వారు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా నిబంధనలకు సవరణ చేయనుంది. ప్రస్తుతం ఎఫ్1, జే-1 వీసాలకున్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటును కుదించనున్నట్లు సమాచారం. ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్‌వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరు చేయాలని డిపార్ట్ మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. విదేశీ విద్యార్థులకు డ్యూరేషన్ ఆఫ్ స్టే వెసులుబాటు వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు, అమెరికన్ల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని పేర్కొంది.

# భారత్‌పట్ల ట్రంప్ వైఖరిపై డెమొక్రాట్ల ఫైర్!

**వాషింగ్టన్, ఆగస్టు 29:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై స్వదేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న చైనా వంటి దేశాన్ని వదిలేసి, కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడంపై డెమొక్రాటిక్ పార్టీకి చెందిన హౌస్ ఫారిన్ అఫైర్స్ కమిటీ తీవ్రంగామండిపడింది. ట్రంప్‌నిర్ణయాలు అమెరికా ప్రయోజ నాలకు, భారత్‌తో దశాబ్దాలుగా నిర్మించుకున్న సంబంధాలకు హానికరమని ఆరోపించింది. భారత దిగుమతులపై ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అమెరి కన్లనే నష్టపరుస్తున్నాయని, రెండు దశాబ్దాలుగా ఇరు దేశాలు నిర్మించుకున్న బలమైన సంబంధాలను దెబ్బతీస్తున్నాయని డెమొక్రాట్లు ఆరోపించారు. ఇదంతా చూస్తుంటే అసలు సమస్య ఉక్రెయిన్ కాదేమో అనిపిస్తోందంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక ప్రకటనలో విమర్శించారు. రష్యా నుంచి అత్యధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి, కేవలం భారత్‌పైనే దృష్టి పెట్టడం గందరగోళ విధానమని వారు వెల్లడిం చారు. చైనా ఇప్పటికీ రాయితీధరలకు రష్యా చమురును కొనుగోలు చేస్తూనే ఉందని, కానీ ఆ దేశంపై ఎలాంటి చర్యలు లేవని వారు గుర్తుచేశారు. రష్యా చమురు వాణిజ్యానికి ముడిపెడుతూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరాయి.
ఈ నిర్ణయంతో సుమారు 48.2 బిలియన్‌డాలర్ల విలువైన భారత ఎగుమ తులపై తీవ్ర ప్రభావం పడుతుందని మోదీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ చర్య వల్ల అమెరికాకుజరిగే ఎగుమతులు వాణిజ్యపరంగా లాభదాయకం కావని, ఇది దేశంలో ఉద్యోగ నష్టాలకు, ఆర్థిక వృద్ధి మందగమనానికి దారి తీయవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్ వస్తువుల వంటి కొన్ని కీలక రంగా లకు ఈ అదనపు సుంకాల నుంచి అమెరికా మినహాయింపు ఇవ్వడం భారత్‌కు కొంత ఊరటనిచ్చేఅంశం. గత కొన్నేళ్లుగా భారత్‌అమెరికా వాణిజ్య సంబంధాలు విస్తరిస్తున్నప్పటికీ, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయ, డెయిరీ రంగాల్లో తమకు మరింత ప్రాధాన్యత కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తుండటంతో వాణిజ్య ఒప్పంద చర్చలు నిలిచిపోయాయి.

# ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరు

## 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**పాట్నా, ఆగస్టు 29:** 'ఓట్ చోర్ - గద్దీ ఛోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్‌యాత్ర' చేపట్టిన కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపి, ఎన్నికల సంఘంపై విమర్శనాస్త్రాలు సంధిస్తు న్నారు. తమ ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరన్నారు. ఓటర్ల జాబితా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆక్షేపించారు. అందులో ఎక్కువ మంది బడుగు బలహీన వర్గాల వారే ఉన్నారని అన్నారు. సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధి కార్ యాత్రలో ఆయన మాట్లాడుతూ 'ఓట్ చోరీ' గురించి రానున్న రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని అన్నారు. ఎన్నికల సంఘం, బిజెపి కుమ్మక్కైఓట్లను దొంగిలించాయి. గతంలో మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటకలో ఇదే పంథా కొనసాగించారు. ఇప్పుడు బీహార్ వంతు. కానీ, ఇక్కడి ప్రజలు దీన్ని సహించరు అని అన్నారు. యాత్రలో భాగంగా స్థానిక సీతాదేవి ఆలయాన్ని రాహుల్ సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధాన మంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను దుగ్గిరాల మండలం లోని లబ్ధిదారులకు టీడీపీ నాయకులు శుక్రవారం అందజేశారు. వీర్లపాలెం గ్రామానికి చెందిన ఆళ్ళ శంకరరెడ్డి కు మంజూరైన రూ. 1,72,156 విలువైన చెక్కును, లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న దుగ్గిరాల గ్రామానికి చెందిన బెజ్జం వర్షిత కి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 8,00,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) ముంజురైంది. బాధితురాలి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు వర్షిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కుని అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకా బాబు, గద్దె వాసు,పర్వతనేని హర్షవర్ధన్,జున్ను ఖాన్ పఠాన్, నక్క చిరంజీవి, ఎంపీటీసీ విశ్వనాథపల్లి శివకుమార్, ఆళ్ల శివరామకృష్ణ రెడ్డి, రోశయ్య, ఆళ్ళ పద్మావతి, హరికృష్ణ రెడ్డి, ఉయ్యూరు రామిరెడ్డి, కొల్లి బిక్షాలు రెడ్డి, ఆళ్ళ శివరామ రెడ్డి, ఈమని కృష్ణా రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వినాయకుడి లడ్డు వేలం పాట 56 వేలు



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్): మండలం లోని సోమిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన వినాయకుడికి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు యల్లటూర్ సాంబశివారెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు, అలాగే మూడు రోజుల నుండి పూజలు అందుకుననటువంటి వినాయకుడు లడ్డు ను వేలం పాట ద్వారా పోచంరెడ్డి మంగమ్మ గారి పెద్ద సుబ్బిరెడ్డి 56000 వేల రూపాయల కు పాట పాడి దక్కించుకున్నారు, అలాగే ధన మాలను 27000 వేల రూపాయలకు చవ్వా సుబ్బిరెడ్డి పాట పాడి దక్కించుకున్నారు, అలాగే కలశం చెంబు ను 2700 వేల రూపాయల కు పాట పాడి ఉప్పుతి టైలర్ చలపతి పాట పాడి దక్కించుకున్నారు,చెరుకు గడలు వేలం లో 1600 వందల రూపాయల కు ఇరగదిండ్ల భాను పాట పాడి దక్కించుకున్నారు, మధ్యాహ్నం అన్నదానాని యత్తపు రామిరెడ్డి గారి సిద్దయ్య ఏర్పాటు చేశారు. అలాగే వినాయక చవితికి సహకరించిన ఉభయ దాతలకు కమిటీ సభ్యులు సన్మానం చేశారు. వినాయక స్వామి ఊరేగింపు లో మహిళలు పిల్లలు పెద్దలు రంగులు చల్లుకుంటూ టపాసులు కల్చుతూ డి జే పెట్టుకొని నృత్యాలు వేసుకుంటూ,స్వామి వారిని తెలుగుగంగ ప్రాజెక్టు లో నిమజ్జనం కార్యక్రమాన్ని వినాయక కమిటీ నిర్వహించారు.

## తెలుగు భాషను పరిరక్షించుకోవాలి



బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్) : బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు కరస్పాండెంట్ మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె వల్లి ఆదేశాల మేరకు కళాశాల ఆవరణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం వేడుకలను విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమ్మకు అమ్మ భాషకు ప్రత్యామ్నాయాలు ఉండవని అమ్మలాంటి కమ్మనైన భాష మన తెలుగు భాష అని తెలుగు భాష ఎంతో ప్రశస్థి ఎంతో ప్రఖ్యాత కలిగిన ప్రాచీనమైన మన తెలుగు భాషను మనమందరం పరిరక్షించుకొని తెలుగు భాషను ఉచ్చరణలో ఉంచుతూ పరిపాలన భాషగా కొనసాగి అధికార భాషగా గుర్తించేలాగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే మన భాషకు విశిష్టత గౌరవం లభిస్తుందని భాషా పరిరక్షణ మన అందరి పైన ఉందని అది మనందరి బాధ్యత కర్తవ్యం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ముడియం గురు స్వప్న, అధ్యాపకులు శారద బాలసుబ్బయ్య వీరలక్ష్మి,ఉష,రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం లైబ్రేరియన్‌కు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్): ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లైబేరియన్ డాక్టర్ ఏ. జానకిరామన్ కు తమిళనాడులో ప్రతిష్టాత్మకంగా భావించే డాక్టర్ నిత్యానందమ్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు -2025 లభించింది. ఇండియాలో ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ గా గుర్తింపు ఉన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎస్ఆర్ రంగనాథన్ 133వ బర్త్ యానివర్సరీ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 24న చెన్నై అన్నా సెంటీనరీ లైబ్రరీలో పురస్కార ప్రదానం జరిగింది. తమిళనాడు ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్ముగమ్ చేతుల మీదుగా డాక్టర్ జానకిరామన్ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. లైబ్రరీ మరియు సమాచార శాస్త్ర రంగాలకు డాక్టర్ జానకిరామన్ అందించిన సేవలు, లైబ్రరీ వృత్తిపట్ల ఆయనకున్న అంకిత భావం, గ్రంథాల పరిరక్షణలో ఆయన మాపుతున్న శ్రద్ధను ప్రామాణికంగా ఆయనకు అవార్డును ప్రధానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డు గ్రహీత జానకిరామను ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యంతో పాటు పలువురు ప్రొఫెసర్లు, ఉద్యోగులు అభినందించారు.


## టీడీపీ సీనియర్ నేత కొల్లి లక్ష్మయ్య కన్నుమూత



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):నవులూరులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి లక్ష్మయ్య చౌదరి శుక్రవారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన వయసు 60 సంవత్సరాలు. ఆయనకి ఇద్దరు కుమార్తెలు కలరు. అనారోగ్య కారణాలవల్ల గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. రాత్రి అనారోగ్య సమస్యతో విజయవాడలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ కు తరలించగా శుక్రవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందారు. లక్ష్మయ్య చౌదరి గ్రామ సర్పంచ్ గా, రాష్ట్ర సర్పంచుల సంఘం కన్వీనర్, యర్రబాలెం ఎంపీటీసీ సభ్యులుగా పదవులు నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్ టి రామారావుకీ సన్నిహితంగా ఉండేవారు. నియోజకవర్గంలో టిడిపిలో క్రియాశీలక పాత్ర పోషించి పార్టీ అభివృద్ధికి కృషి చేసి మంచి గుర్తింపు పొందారు. లక్ష్మయ్య చౌదరి మృతి పట్ల సీనియర్ టీడీపీ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, తాడిబోయిన మహేష్ యాదవ్, గోవాడ బ్రదర్స్ సంతాపం ప్రకటించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తెలుగు భాషకు మార్గదర్శి గిడుగు - ప్రజాసేవకు ప్రతీక హరికృష్ణ

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్): తెలుగు సాహితీ జగత్తులో అజరామరుడైన మహాకవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి మరియు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, మహానటుడు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని పార్టీ నాయకులతో కలిసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ తెలుగు భాషకు గిడుగు వెంకట రామమూర్తి చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన 'వ్యావహారిక భాషా ఉద్యమం' ద్వారా తెలుగు భాషను ప్రజలకు దగ్గర చేసిన గొప్ప వ్యక్తి. గిడుగు రామమూర్తి జయంతి ప్రతి తెలుగు మనిషికి గర్వకారణం. ఆయన ఆలోచనలు, రచనలు మన భాషను మరింత బలపరిచాయి" అని పేర్కొన్నారు. అలాగే, "నందమూరి హరికృష్ణ సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ విశేషమైన గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని ప్రజలకు దగ్గర చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన నిస్వార్థ సేవా స్ఫూర్తి, సాదాసీదా జీవన విధానం ప్రతి కార్యకర్తకు ఆదర్శం. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం ఎప్పటికీ మరువలేనిది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# అనారోగ్యంతో ఎవరూ బాధపడకూడదు

- సీఎంఆర్ఎఫ్ తో ప్రతి గుండెకు ధైర్యమిస్తున్నాం
- ఇప్పటికే రూ.5 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించాం
- పేదల ఆరోగ్య సంరక్షణే ప్రథమ ప్రాధాన్యం
- రూ.49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్



గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్): ఏ ఇంటా అనారోగ్యంతో కన్నీళ్లు రాకూడదని, అందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అండగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శుక్రవారం రూ. 49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీడీపీ నేత దాసరి రాజామాస్టర్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు రూ. 5 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించామని వెల్లడించారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ తాను అందుబాటులో ఉంటానని, ప్రజల కోసం ప్రతి నిత్యం పని చేస్తానని స్పష్టం చేశారు. గుంటూరు నగరంలోని జీజీహెచ్ లో అధునాతన వైద్య సదుపాయాలతో కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ఇదే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో పేదలు ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స తీసుకుంటే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేయడానికి కూడా అప్పటి ప్రభుత్వానికి మనసు రాలేదని విమర్శించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను అప్పటి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇంటికి పెద్ద కొడుకులా సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని తెలిపారు.

## నైపుణ్యాలను పెంపొందించుకుని పోటీ పరీక్షల్లో నెగ్గాలి



గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్): ఉద్యోగ సాధనలో పోటీ తత్వం గణనీయంగా పెరుగుతున్న నేటి పరిస్థితుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లీష్, అర్ధమెటిక్, రీజనింగ్, కరెంట్ ఎఫైర్స్ లలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారానే విజేతలగా నిలవగలరని మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ ఉదయం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన విద్యా వేత్తల సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ విద్యారంగానికి కౌండిన్య ఐఏఎస్ అకాడమీ చేస్తున్న కృషిని కొనియాడారు. గత 20 సంవత్సరాలుగా రెండు కోట్ల రూపాయల కు పైగా ప్రతిభ గల పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్స్ ఇవ్వడం, దాదాపు ఏడు కోట్ల రూపాయల విరాళాలు సేకరించి కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిర్మించడం అభినందనీయమన్నారు. నామమాత్రపు ఫీజులతో ప్రతిభ గల పేద విద్యార్థినీ, విద్యార్థులకు పోటీపరీక్షలకు హాస్టలు వసతితో కూడిన శిక్షణ ఇవ్వడం ఆనందదాయకమన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.ఇ వి నారాయణ ప్రసంగిస్తూ సమాజంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, నైపుణ్యాలను పెంపొందించు కుంటేనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీలో త్వరలో అది తక్కువ ఫీజులతో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను అందిస్తామని తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలోని సేవా తత్పరత గల సంస్థలన్నిటినీ సమీకరించి వాటి అభివృద్ధి కోసం జనచైతన్య వేదిక కృషి చేస్తుందని, దీనిలో భాగంగా కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యకలాపాలల్లో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ గత 40 సంవత్సరాలుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నానని, కౌండిన్య ఐఏఎస్ అకాడమీకి తన సంపూర్ణ తోడ్పాటును అందించి పేద విద్యార్థుల అభ్యున్నతికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి, రిటైర్డ్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ చంద్రశేఖర్, చరిత్ర అధ్యాపకులు పి. శ్రీనివాసులు, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డా. టి. సేవా కుమార్, కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివా రెడ్డి, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నేతలు పాల్గొన్నారు.

## గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో అవగాహన కార్యక్రమం



గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్): ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో 28వ వారంలో భాగంగా "మీకోసం మేము" కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మొబైల్ ఫోన్ వాడకం, దాని వల్ల కలిగే దుష్పరిణామాలు, స్త్రీ-శ్రీ ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై వైద్యులు వివరించారు. మొబైల్ ఫోన్ రేడియేషన్ కారణంగా రొమ్ము క్యాన్సర్‌తో పాటు పలు రకాల క్యాన్సర్ వ్యాధులు పెరుగుతున్నాయని సివిల్ సర్జన్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి.వి.రావు పేర్కొన్నారు. ఆసుపత్రిలో దళారుల మాటలు వినొద్దని, ఇక్కడి అన్ని సేవలు ఉచితమని, ఎవరైనా డబ్బులు అడిగితే సూపరింటెండెంట్ లేదా సిఎస్ఆర్వో కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ ప్రజలకు సూచించారు. రోగికి అవసరానికి మించి అటెండర్లు రావడం వల్ల ఇన్ఫెక్షన్లు పెరుగుతున్నాయని, ముఖ్యంగా చిన్నపిల్లలను రోగి సహాయ కులుగా తీసుకురాకూడదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద కార్యకర్త నాగరాజు కుమారి భోగి సహాయకులకు వస్త్ర సంచులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి నిల్వల నివారణే దోమల నిర్మూలనకు మార్గము

- జిల్లామలేరియాఅధికారితలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం




తెనాలి , (జర్నలిస్ట్ ఫైల్): తెనాలి పట్టణము గంగానమ్మపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల జయ ప్రకాష్ నగర్ నందు ఫ్రైడేడ్రైడే కార్యక్రమంలో భాగంగామలేరియా, ఫైలేరియా శాఖల వారి సహాయ సహకారాలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ నీటి నిలువ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గంగానమ్మ పేట వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవిమాట్లాడుతూ అవగాహనతోనే దోమల నిర్మూలన సాధ్యమని ప్రజలు ఎక్కడ నీటిని నిలవలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల యొక్క ఉత్పత్తి తగ్గి దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడువాపు వంటి వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా చూసుకొనవలెనని ముఖ్యంగా ఇంటి లోపల ఉండే కూలర్లు ఫ్రిజ్లు మరియు రుబ్బురోలల్లో వర్షపు నీరు గాని లేక ఇతర నీటి నిల్వలు వల్ల కానీ దోమల సంఖ్య వృద్ధి చెందుతాయని తెలిపారు. తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ 3సి విధానాన్ని పాటించాలని కోరారు. అనగా చెక్ క్లీన్ అండ్ కవర్ విధానాల ద్వారా నీటిని నిలవలను పరిశీలించుకొని శుభ్రపరచుకొని వాటిపై మూతలు పెట్టుకొనడం ద్వారా దోమలు గుడ్లు పెడతానికి అవకాశం కలగదని తెలిపారు. తద్వారా దోమల యొక్క ఉత్పత్తి తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారిఅందెబాలచంద్రమౌళి, గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, జిల్లా సబ్ యూనిట్అధికారిసూదశివ గణేష్, సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ జి రవికుమార్, మలేరియా ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, దాసరిశివ నాగమల్లేశ్వరరావు, తిరువీధుల శివప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలుషేక్ నవీద్, సంకా శరత్ బాబు, మున్నంగిరత్నాకర రావు, మహిళా ఆరోగ్య కార్యకర్త జలరువాక్షి ,ఆశా కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఘనంగా కార్యక్రమం జరిగింది. జాతీయ సేవా పథకం , లైబ్రరీ సెల్, మంగళగిరి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో పలు పోటీలు నిర్వహించారు. "నాకు నచ్చిన తెలుగు సాహితీవేత్త" అనే అంశంపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రసిద్ధ రచయితల జీవన విశేషాలు, సాహిత్య కృషి, ప్రేరణాత్మకతను వివరించారు. ముగింపు కార్యక్రమంలో మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు, మానవతా వేదిక కన్వీనర్ గోలి మధు విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజా గాయకుడు కంచర్ల కాశయ్య, మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖా కృష్ణార్జునరావు విద్యార్థులను ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ తెలుగు భాషపై విద్యార్థుల ఆసక్తికి ఈ కార్యక్రమం అద్దం పడుతుందన్నారు. గోలి మధు మాట్లాడుతూ ఆదికవి నన్నయ్య నుండి శ్రీశ్రీ వరకు తెలుగు సాహిత్య వారసత్వాన్ని విద్యార్థులు తమ వ్యాసాలలో ప్రస్తావించడం గర్వకారణమని పేర్కొన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్ లక్ష్మయ్య, రత్నమంజుల, ప్రశాంతి వ్యవహరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. పాముల రెడ్డి మంగళగిరి సాహితీ కళావేదికకు ధన్యవాదాలు తెలిపారు. విజేతలకు బహుమతులను కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి అందజేశారు. కార్యక్రమ విజయవంతం కోసం కృషి చేసిన లైబ్రరీ సెల్, NSS విద్యార్థి కోఆర్డినేటర్లను అభినందించారు. గుత్తికొండ ధనుంజయరావును జ్ఞాపికతో సన్మానించారు.

## ఎయిర్ క్లీన్ ప్రోగ్రామ్ పనులు ఫలితాలిచ్చాయి



గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్): నేషనల్ ఎయిర్ క్లీన్ ప్రోగ్రామ్ (ఎన్‌క్యాప్)లో భాగంగా గుంటూరులో చేపట్టిన పనుల వలన కొన్ని ప్రాంతాల్లో వాయు కాలుష్యం తగ్గిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కమిషనర్ చాంబరులో కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా పరిశ్రమల శాఖ, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

జేకేసి కాలేజి రోడ్, కలెక్టరేట్, బ్రాడీపేట 4వ లైన్‌లలో నిర్మించిన ఎండ్ టు ఎండ్ రోడ్ల వలన కాలుష్య శాతం తగ్గిందని ఆయన వివరించారు. రానున్న రోజుల్లో నగరంలోని అన్ని ప్రధాన రోడ్లను ఎన్‌క్యాప్ కింద ఎండ్ టు ఎండ్ నిర్మాణం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పనులకు సంబంధించి ఆడిట్‌ను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

సమావేశంలో జిఎంసి ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ డిడి మధుసూదనరెడ్డి, ప్రొఫెసర్ బాలప్రసాద్ (ఆంధ్రా యూనివర్సిటీ), కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ సుమంత్, కన్సల్టెంట్ కోమలి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిరస్మరణీయుడు



తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్) గ్రాంధిక భాషనుండి తెలుగును వ్యవహారిక భాషగా తీసుకువచ్చే పోరాటంలొ ఆధ్యుడుగిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటూ ప్రభుత్వపరంగా ఆయనను స్మరించుకోవడం జరుగుతుందని తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సాయి లక్కరాజు పేర్కొన్నారు.

తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గంగానమ్మపేటలోని తోటకూర సుబ్బారావు మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలొ, తెలుగు భాషా ఉద్యమ సమితి ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల బాధ్యులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన సభలో తెలుగు భాషో ద్యమ సమితి అధ్యక్షులు సాయి లక్కరాజు మాట్లాడుతూ గ్రాంధిక భాషా విధానం నుండి తెలుగు భాషను సరళతరం చేసి, వ్యవహారిక భాషగా ప్రజలకు చేరువ చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చిరస్మరణీయులని అన్నారు. ఆంగ్ల భాషను ద్వేషించడం ఎంత తప్పో, తెలుగు భాషను నేర్వకపోవడం కూడా అంతెతప్పని అన్నారు. విశ్రాంత అధికారి దైవాల సుబ్రహ్మణ్యేశ్వరరావ్ మాట్లాడుతూ తెలుగు భాషను వ్యవహారిక భాషగా మార్చుటకు చేపట్టిన ఉద్యమానికి అధ్యుడు గిడుగు రామ్మూర్తి పంతులని, భాషకు ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. తొలుత గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ ను ఘనంగా సత్కరించారు. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని సరళమైన పదాలతో, సభమెచ్చు శోభతో వారిదైన శైలిలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చక్రవర్తి, హనుమా నాయక్, సాంబశివరావు, శివ బసవమ్మ, మల్లీశ్వరి, రాజ్యలక్ష్మి, పర్వీన్, హేమంత్ కుమార్ తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# రూ.2.35 కోట్ల కరెన్సీతో గణనాథుడికి ప్రత్యేక అలంకరణ



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా కొలువైన గణనాథుడు పూజలు అందుకుంటున్నాడు. పలువురు తమ అభిరుచికి తగినట్లుగా ఏర్పాటు చేసిన మండపాలతో పాటు విభిన్న రూపాల్లో గణపతులను పూజిస్తున్నారు. ఈ కోవలోనే గుంటూరు జిల్లా మంగళగిరిలో కొలువైన పార్వతీ పుత్రుడు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే... గుంటూరు జిల్లా మంగళగిరి మెయిన్ బజారులోని కస్తూరి కంగన్ హాల్ ఎదుట ఆర్యవైశ్య ప్రముఖులు సంకా బాలాజీ గుప్తా బ్రదర్స్ ఆధ్వర్యంలో వ్యాపార ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాలు, మహిళా సంఘాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. గణపతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారిని రూ. 2.35 కోట్ల కరెన్సీతో ప్రత్యేకంగా అలంకరించారు. దీంతో భక్తులు గణనాథుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

# హై స్కూల్ ప్లస్ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి

○ నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలోని బాలికల హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 800 (వాటిలో 560 వర్కింగ్ ఖాళీలు) బాలికల హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో డిప్లయ్డ్ స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని డిప్లయ్మెంట్ పద్ధతిలో అర్హులైన స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌ను కోరినట్లు సంఘం అధ్యక్షుడు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వారు పేర్కొంటూ ం రాష్ట్రంలో బాలికల గ్రాస్ ఎన్రోల్మెంట్ పెంపు కోసం ప్రతి మండలానికి ఏర్పాటు చేసిన బాలికల హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో అధ్యాపకులు లేక విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతి పొందిన 1,752 స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో సుమారు 800 ఖాళీగా ఉన్నందున, ఆ ఖాళీలను అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లతో పీజీటీ లుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని మండలాల్లో బాలికలు కోరుకున్న కోర్సులు అందుబాటులో లేక చేరికలు జరగలేదని, అలాంటి పాఠశాలల్లో సైన్స్, ఆర్ట్స్ గ్రూపులు రెండూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "బాలికల విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే ఖాళీలను భర్తీ చేసి, కోర్సుల ఎంపికలో సౌలభ్యం కల్పించాలి" అని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నాయకులు హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు హితవు పలికారు.

# శ్రీశైలం ఆలయంలో భద్రతా ఏర్పాట్లపై ఆక్టోపస్ బృందం సమీక్ష



**శ్రీశైలం, ( జర్నలిస్ట్ ఫైల్ ):** శ్రీశైల దేవస్థానంలో భద్రతా పరమైన చర్యలపై శుక్రవారం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు ఆక్టోపస్ బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆలయ వేళలు, క్యూ కాంప్లెక్స్‌లోని ఏర్పాట్లు, భక్తుల రద్దీ, ఉత్సవాల సమయంలో చేపడుతున్న చర్యలపై ఆయన వివరాలు అందించారు.

ఆక్టోపస్ డీఎస్పీ కె. సంకురయ్య భక్తుల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండే చర్యలపై సూచనలు చేశారు. భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయడానికి ఆక్టోపస్ బృందం మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, భద్రతా విభాగం పర్యవేక్షకుడు ఎం. మల్లికార్జున, ఆక్టోపస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరికృష్ణ వర్ధంతి



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** ఎన్టీఆర్ తనయుడు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ వర్ధంతిని శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు, పార్టీకి నందమూరి హరికృష్ణ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలుగువాడి కీర్తిని చాటి చెప్పడంలో చైతన్యరథ సారథిగా నిలిచారన్నారు. సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా హరికృష్ణ నిలిచారని అన్నారు. భౌతికంగా ఆయన మనతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలు మన మదిలో చెరగని ముద్ర వేశాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పళ్ళబోతుల శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గాదె పిచ్చిరెడ్డి, గుత్తికొండ ధనుంజయరావు, అబ్దుల్ మజీద్, కొదమల సైమన్, భైరబోయిన శ్రీనివాసరావు, మాజేటి గోపాలకృష్ణ శ్రేష్టి, ఎండీ ఇబ్రహీం, మన్యం రమేష్, జంజనం సుబ్బారావు, వాకా మాధవరావు, పేరం ఏడుకొండలు, షేక్ సుభాని, షేక్ హుస్సేన్, వింజమూరి చంద్రశేఖర్, జొన్నాదుల బాలకృష్ణ, ఆలేటి బాలకృష్ణ, యలమంచిలి పద్మజ, వెలగపాటి విలియం,గోసాల రాఘవ, యుద్ధం అప్పారావు, కౌతరపు శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, చెన్నారావు, మస్తాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మూర్తులను దర్శించుకున్న ఎమ్మెల్సీ ఆలపాటి









**తెనాలి ,(జర్నలిస్ట్ ఫైల్)** సర్వవిఘ్నములకు అధిపతి అయిన గణపతి దేవుని ఆరాధనా ఉత్సవాలు పట్టణంలో విశేషంగా కొనసాగుతున్న క్రమంలో, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆయా గణపతి మండపాలకు వెళ్లి, నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ గణపతి దేవుని ఆశీస్సులు అందుకున్నారు.

శుక్రవారం పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ 15వ వార్డులో, అవార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన,18వ గణపతి మహోత్సవాలలో పాల్గొని,స్వామి వారికి కొబ్బరి కాయకొట్టి, పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటి ఎమ్మెల్సీ ఆలపాటికి, సాదర స్వాగతం పలికారు.

అదేవిధంగా పదకొండవ వార్డులు మట్టుపల్లి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి ఉత్సవాల్లో పాల్గొని నిర్వహకులకు అభినందనలు తెలిపారు.

అనంతరం పదో వార్డులు బొంత నారాయణ, పిల్లల వెంకటేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాల్లో పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు.

అనంతరం మూడో వార్డులో ఎన్టీఆర్ విగ్రహం సెంటర్లో, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కొల్లూరు శ్రీధర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి ఉత్సవాలు నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కొల్లూరు శ్రీధర్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ స్వాగతం పలికారు.

అదేవిధంగా నందుల పేటలోని గణపతి దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయ ఈవో మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి దేవుని ఆరాధించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు, నూతన వస్త్రాన్ని బహూకరించారు.

గాంధీనగర్‌లో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా తులసిరాం చౌక్ లో గణేష్ యూత్ నిర్వహణలో 15వ గణపతి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్న క్రమంలో, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గణపతి దేవుని సందర్శించి ఆశీస్సులు అందుకున్నారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక సేవలతో ఉత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు వివరించారు.

నందుల పేట గణపతి దేవాలయంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడారు. శతాధిక అక్షరాల చరిత్ర గల గణపతి దేవాలయం విశిష్టతను వివరించారు. హైందవ సంస్కృతిలో, ప్రతి పనికి ముందు విఘ్న గణపతిని ఆరాధించటం జరుగుతుందని, తొలి పండుగ గణపతి మహా ఉత్సవాలని అన్నారు. అందరికీ గణపతి దేవుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఆలపాటి వెంట పార్టీలోనే వివిధ స్థాయి నాయకులు ఉన్నారు.

# జిల్లాలో కామన్ ఫెసిలిటీ సెంటర్స్ కోసం ఎంపీ కేశినేని శివనాథ్ కృషి

- ○ హైదరాబాద్ లో ఎన్.ఐ.ఆర్. డి.పి.ఆర్ సంస్థ డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రతో భేటీ
- ○ జిల్లాలోని 295 గ్రామాల సమగ్ర అభివృద్ధి పై కూలంకుషంగా చర్చ
- ○ ఈ సమావేశంలో పాల్గొన్న కేశినేని ఫౌండేషన్ సభ్యులు, ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ అధికారులు



**విజయవాడ,(జర్నలిస్ట్ ఫైల్):** ఎన్టీఆర్ జిల్లా లోని 295 గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక పురోగతి కల్పించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం హైదరాబాద్ లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ సంస్థ డైరెక్టర్ జనరల్ జి. నరేంద్రతో సమావేశం అయ్యారు.

ఈ సమావేశంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి, జిల్లాలోని 295 గ్రామాలు, పట్టణ ప్రాంతాలు మొత్తం కలిపి అభివృద్ధి చేయడానికి అవసరమైన అంశాలతో పాటు, స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు ఏ విధంగా మార్కెటింగ్ చేయాలి. నాణ్యమైన ఉత్పత్తులు ఏ విధంగా తయారు చేయించాలి. ఇందుకు వారి ఉపయోగపడే విధంగా ప్రతి మండలంలో కామన్ ఫెసిలిటీ సెంటర్స్ ఏర్పాటు గురించి, వాటి నిర్వహణ, విధివిధానాలపై కూలంకుషంగా చర్చించుకున్నారు. అదే విధంగా ఏ ప్రాంతాల్లో ఏ యూనిట్ పెడితే బాగుంటుందనే విషయం కూడా చర్చ సాగింది. డైరెక్టర్ జనరల్ జి. నరేంద్ర మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కోసం సెంట్రల్ గవర్నమెంట్ అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో ఎంపీ కేశినేని శివనాథ్ ముందుకు తీసుకువెళుతున్నందుకు అభినందనలు తెలిపారు. అలాగే దేశంలోనే ఎన్టీఆర్ జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ డాక్టర్ ఎమ్.డి. ఖాన్, ప్రొఫెసర్స్ డాక్టర్ కతిరేషన్, డాక్టర్ ఎ.కె.బాంజా, డాక్టర్ సంధ్య గోపాలన్, డాక్టర్ జ్యోతి మహంతి, డాక్టర్ నిత్య లతో పాటు కేశినేని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వినాయకా... విఘ్నాలు కలుగనీయక : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** ప్రణవ మంత్రమైన ఓంకార స్వరూపమే విఘ్న నాయకుడైన వినాయకుడని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలు తలపెట్టిన మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, అందరికీ సర్వ శుభాలు కలగాలని, సకల విజయాలు సిద్ధించాలని ఆయన ఆకాంక్షించారు.

అరండల్‌పేటలో గుంటూరు నగరపాలకసంస్థ కో ఆప్షన్ మెంబర్ ఆలా సాంబశివరావు నేతృత్వంలో.. నాయుడుపేటలో కారసాని యూత్ ఆధ్వర్యంలో.. కొరిటిపాడు రెడ్ల బజారులో వాయుపుత్ర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో.. రజక రామాలయం వద్ద స్నేహ యూత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో.. అమరావతి రోడ్డులో ది రేసింగ్ బాయ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి వేడుకలలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొని వినాయకుడికి విశిష్ట పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు చెందిన సమస్త జగత్తును తన ఉదరంలో ఉంచుకున్న లంబోదర నామ స్మరణతోనే సమస్త పాప హరణ జరుగుతుందని తెలిపారు. క్రతువులు, పూజల్లో ప్రథముడైన గణనాథుని స్మరించినంతనే సకల విఘ్నాలు తొలగిపోతాయని స్పష్టం చేశారు. బుద్ధికి జ్ఞానానికి అధ్యుడైన ఆది గణపతిని మంచి మనసుతో ఆరాధించి తలపెట్టే పనులు నిర్విఘ్నం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగల వలి వీరారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఆలా సాంబశివరావు, కారసాని యూత్ ఉత్సవ నిర్వాహకులు కారసాని రమేష్, కారసాని సంజీవ్, రజియా బేగం, గంగాధరనాయుడు, సతీష్, రాము, వాయుపుత్ర ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు వంగల పున్నారెడ్డి, ఏటిగడ్డ వెంకట్ రెడ్డి, ఒంటెద్దు ఓబుల్ రెడ్డి, సుబ్బారెడ్డి, కత్తి సందీప్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, స్నేహ యూత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు మునగాల సాయి, గంగాధర్, మణి గోపాల్, సాయి, ది రేసింగ్ బాయ్స్ ప్రతినిధులు సుబ్బు, మధు, అరవింద్, వసంత్, ఉదయ్, బద్రి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, పార్టీ నేతలు షేక్ మస్తాన్‌వలి, బత్తుల దేవానంద్, ఓర్చు శ్రీనివాసరావు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, బైరెడ్డి రవీంద్రారెడ్డి, రేజేటి నవీన్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# అజీమ్ సేవలు ఆదర్శం కావాలి



○ కస్టమ్స్ జాయింట్ కమిషనర్ శ్రీధర్

**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ):** అనితర సాధ్యమైన పనితీరుతో, అమూల్యమైన సేవలతో అబ్దుల్ అజీమ్ కస్టమ్స్ డిపార్ట్మెంట్ లో సుస్థిరమైన స్థానాన్ని పొందారని కస్టమ్స్ జాయింట్ కమిషనర్ శ్రీధర్ తానాజీ దూమల్ ప్రశంసించారు. శుక్రవారం ఆటోనగర్ లోని కస్టమ్స్ ప్రధాన కార్యాలయంలో జరిగిన అసిస్టెంట్ కమిషనర్ అబ్దుల్ అజీమ్ ఉద్యోగ విరమణ సభలో ఆయన ప్రసంగించారు. విధి నిర్వహణలో గొప్ప పనితీరును కనబరచిన అజీమ్, శాఖ పరంగా ఎన్నో అవార్డులు, రివార్డులు పొంది కస్టమ్స్, జి.ఎస్.టి శాఖలకు గర్వకారణంగా నిలిచారని శ్రీధర్ కొనియాడారు. అంకిత భావంతో పనిచేసిన అజీమ్ సేవలు, ఉద్యోగులందరికి ఆదర్శమని ఆయన తెలిపారు. జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ ఎం. నాగరాజు మాట్లాడుతూ.. కృషి, పట్టుదలే సోపానాలుగా అంచలంచెలుగా ఎదిగిన ఆదర్శ అధికారి అజీమ్ అన్నారు. రిటైర్డ్ అధికారి అజీమ్ మాట్లాడుతూ..సత్ఫలితాలు పొందాలనే ఆకాంక్ష, అందరి సహకారం తనను ఈ స్థానంలో నిలిపాయన్నారు. అనంతరం అజీమ్ ను పెద్ద ఎత్తున ఉద్యోగులు సన్మానించి, జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో కస్టమ్స్, జిఎస్టి అధికారులు వి.ఎస్.కె.రాయలు, మధుబాబు, రవికుమార్, గద్దె తిలక్, శ్రీనివాస్ చౌదరి, టి.వివేకానంద, గుమ్మడి సీతారామయ్యచౌదరి, పి.వి. సత్యనారాయణ, పి. కోటేశ్వరరావు, ఎన్.ఎస్.నగేష్ బాబు, పర్వతనేని ప్రసాద్, కె.ఎన్.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతకు పాతర! డొల్లతనంగా డీఎస్సీ జాతర!!

- ○ వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య
- ○ మెగా డీఎస్సీ కాదు - దగా డీఎస్సీ
- ○ డీఎస్సీ 2025 సెలెక్షన్ లిస్టు విడుదల చేయాలని డిమాండ్



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** కూటమి పాలన అంతా "పైన పటారం – లోన లొటారం" అన్న చందంగా మారిందని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మండిపడ్డారు. పారదర్శకతకు పాతర వేసి డొల్లతనంగా జరుపుతున్న డీఎస్సీ – 2025 జాతరే అందుకు నిదర్శనమని ఆయన నిందించారు. విద్యా మంత్రి లోకేష్ చెప్పినట్లు ఇది మెగా డీఎస్సీ కాదనీ.. దగా డీఎస్సీ అనీ.. ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వానికి నిజంగా కనుక చిత్తశుద్ధే ఉంటే సెలక్షన్ లిస్టును తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో పానుగంటి చైతన్య మాట్లాడుతూ, డీఎస్సీ అంశంపై కూటమి ప్రభుత్వం మొదటి నుంచి మోసపూరితంగానే వ్యవహరిస్తోందని విమర్శించారు. భోగస్ మాటలతో కాలక్షేపం చేస్తూ డీఎస్సీ అభ్యర్థులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఆరోపించారు. మొత్తం 16,347 పోస్టులకు గాను కేవలం పది వేల మందికి మాత్రమే ఆన్‌లైన్‌లో కాల్ లెటర్లు పంపిందని.. వాటిలో కొందరు అభ్యర్థుల లాగిన్‌లో కాల్ లెటర్లను రాత్రికి రాత్రే మాయం చేసి, మరికొందరి కాల్ లెటర్లు చెల్లవంటూ వెరిఫికేషన్ కేంద్రాల నుంచి వెనక్కి పంపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయంలో తెరచాటు భాగోతం ఏదీ లేనట్లయితే డీఎస్సీ 2025 ఎంపికకు సంబంధించి అర్హత పొందినటువంటి అభ్యర్థుల జాబితాను ఎందుకు గోప్యంగా ఉంచారని.. కాల్ లెటర్లు ఎందుకు మాయం చేశారని.. పానుగంటి చైతన్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కావాలనే ఇలా గందరగోళం సృష్టించి తమకు కావాల్సిన వారికి గుట్టుగా పోస్టులు కట్టబెట్టే కుట్ర ఇదని ఆయన తేల్చి చెప్పారు. ఇదిలా ఉంటే మరోవైపు ఓపెన్ కేటగిరీలో సెలెక్ట్ అయిన వారిని కూడా రిజర్వ్డ్ కేటగిరీలో చూపించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని ఆరోపించారు.

వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఇప్పటికైనా అర్హత సాధించిన వారి జాబితాతో పాటు కేటగిరి వారీగా కటాఫ్ మార్కులు విడుదల చేయాలని పానుగంటి చైతన్య డిమాండ్ చేశారు.

అభ్యర్థులు అప్లికేషన్ పెట్టుకునే సందర్భంలో పోస్టుల ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ విషయంలో పొరపాటున కానీ లేక అవగాహనా రాహిత్యం వలన కానీ లోయర్ క్యాడర్ పోస్టు ముందు పెట్టి తర్వాత హయ్యర్ క్యాడర్ పోస్టు పెట్టినటువంటి పరిస్థితులు ఉన్నట్లైతే వారికి ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ ఆప్షన్ పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో డీఎస్సీ అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని ఢీ కొంటామని పానుగంటి చైతన్య హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికి అండగా ఘంటసాల నాయకత్వం

- ○ ఏఎన్ఎంలకు పదోన్నతులు కల్పించిన డీఎంహెచ్వో విజయలక్ష్మికి అభినందన సభ
- ○ పదోన్నతులు కల్పించడం నా విధి, కర్తవ్యం
- ○ ఏఎన్ఎంల కృషికే అగ్రస్థానం ... ఏఎన్ఎంలే ఆరోగ్యశాఖ మూలస్తంభాలు
- ○ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్)** : సచివాలయ ఏఎన్ఎంలకు పదోన్నతులు కల్పించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కుర్రా విజయలక్ష్మి, పదోన్నతి ప్రక్రియను వేగవంతం చేసిన ఏపీ ఎన్‌జీ.జీ.వో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావును గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల ఏఎన్ఎంలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఎన్జీవో రిక్రియేషన్ హాల్‌లో జరిగిన ఆత్మీయ అభినందన సభకు జిల్లా ఏపీఎన్జీవో అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

**ఏఎన్ఎంలే మూలస్తంభాలు**

"ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించడం, వారికి పదోన్నతులు కల్పించడం నా విధి, ఉద్యోగ కర్తవ్యమే. వైద్య ఆరోగ్యశాఖకు ఏఎన్ఎంలు మూలస్తంభాలు. వారి కృషితోనే జిల్లా ప్రగతి పథంలో ముందుకు సాగుతోంది" అని డాక్టర్ విజయలక్ష్మి అన్నారు.

**యాప్‌ల పనిభారం తగ్గించే చర్యలు**

"ప్రస్తుతం యాప్‌ల పనులతో ఏఎన్ఎంలపై పని భారం ఎక్కువైందని అంగీకరిస్తున్నాం. దాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటున్నాం. ఇకపై ఆరోగ్యశాఖ విధులపైనే దృష్టి పెట్టాలి. పెన్షన్ పంపిణీ తప్ప ఇతర విభాగాల పనులు చేయాల్సిన అవసరం లేదు" అని ఆమె స్పష్టం చేశారు.

**రాష్ట్రంలో అగ్రస్థానం**

వ్యాధి నిరోధక టీకాలు, ఎనీమియా ముక్త్ భారత్, ఇతర ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినది ఏఎన్ఎంల కృషి ఫలమని ఆమె పేర్కొన్నారు. ఎన్సీడీ సర్వేలో కూడా ప్రథమ స్థానాన్ని సాధించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

**సమస్యల పరిష్కారానికి ఘంటసాల నాయకత్వం అండ**

"ఏఎన్ఎంల సమస్యలను ఎల్లప్పుడూ తన దృష్టికి తీసుకువస్తున్న ఘంటసాల శ్రీనివాసరావు వంటి నాయకత్వం మీ అదృష్టం" అని డాక్టర్ విజయలక్ష్మి ప్రశంసించారు.

వాయిదా పడిన ఏఎన్ఎంల పదోన్నతి ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు వాణి, సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు సుకుమార్, వెంకట్రెడ్డి, జానీ భాష, కృష్ణకిశోర్, విజయ్, సిటీ అధ్యక్షులు ఎస్.పి.ఎస్. సూరి, సిహెచ్. కళ్యాణ్‌కుమార్, అమరావతి అధ్యక్షుడు నాగేశ్వరరావు, సత్తెనపల్లి అధ్యక్షుడు మణిరావు, బాపట్ల అధ్యక్షుడు నాగేశ్వరరావు, మంగళగిరి అధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467